


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 184 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి సోమవారం 10 మార్చి 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda



## న్యూజిలాండ్‌పై ఘన విజయం..

### టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ



**పెన్ పవర్ డెస్క్:** టీమ్ఇండియా అదరగొట్టింది. న్యూజిలాండ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని భారత్ ఆరు బంతులు మిగిలుండగానే 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రోహిత్ శర్మ (76బీ 83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. విరాట్ కోహ్లి (1) తీవ్ర నిరాశపర్చాడు. శ్రేయస్ అయ్యర్ (48బీ 62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), కేఎల్ రాహుల్ (34ని), శుభ్‌మన్ గిల్ (31), అక్షర్ పటేల్ (29), హార్దిక్ పాండ్య (18), రవీంద్ర జడేజా (9ని) పరుగులు చేశారు.

వివరాలు 2లో..



# తప్పేంటో చూపించమంటే తోక ముడిచారు..

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో పద్మశాలి మహాసభ
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కులగణనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం

**హైదరాబాద్ పెన్ పవర్:** లక్షమంది ఎన్యుమరేటర్లను నియమించి పకడ్బందీగా కులగణన సర్వే నిర్వహించి బీసీల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం.. అయితే మా సర్వే తప్పుల తడక అని కొందరు విమర్శిస్తున్నారు.. సర్వేలో ఉన్న తప్పేంటో చూపించమంటే అసెంబ్లీలో బీజేపీ, బీఆర్ఎస్ తోక ముడిచాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుల గణన నచ్చని వారే సర్వేపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేస్తే.. బీసీ రిజర్వేషన్ల పెంపు కత్తి ప్రధాని మోడీ మెడకు చుట్టుకుంటుందని బీజేపీ నేతలకు భయం పట్టుకుందన్నారు. బీసీల హక్కులను కాలరాయడమే బీఆర్ఎస్, బీజేపీ లక్ష్యమని మండిపడ్డారు. చివరగా 1939లో కుల గణన జరిగిందని.. మళ్లీ ఇప్పటి వరకు క్యాస్ట్ సెన్సెస్ జరగలేదని గుర్తు చేశారు. మండల్ కమిషన్ వేసి బీసీలకు



వివరాలు 2లో..

## పార్టీకోసం కష్టపడ్డందుకు గుర్తింపు దక్కింది

### ఎమ్మెల్సీ అభ్యర్థి అద్దంకి దయాకర్



**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీకోసం తాను కష్టపడి పనిచేసినందుకు సరియైన గుర్తింపు లభించిం దని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి అద్దంకి దయాకర్ అన్నారు. ఆది వారం (మార్చి 9) కాంగ్రెస్ ఎమ్మెల్యే కోటా ఎమ్సెల్సీ అభ్యర్థులను ప్రకటించింది..ఈ లిస్టులో మొదటి ప్రియారిటీ అద్దంకి దయాకర్ కు దక్కింది.
ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ.. చాలా రోజులుగా వెయిట్ చేశారు. ఈ రోజు నన్ను పార్టీ గుర్తించడం చాలా సంతోషంగా ఉంది. పార్టీకోసం పనిచేసే వారికి పదవులు

వివరాలు 2లో..

## విజయశాంతికి ఎమ్మెల్సీ టికెట్



- తెలంగాణలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ఖరారు చేసిన కాంగ్రెస్...
- తెలంగాణలో ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలు
- ఒకటి స్థానం బీఆర్ఎస్ పరం!
- మిగిలిన మూడింటికి కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
- మరో ఎమ్మెల్సీ స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించిన కాంగ్రెస్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిం దే. త్వరలో ఖాళీ కాబోతున్న ఎమ్మెల్సీ

వివరాలు 2లో..

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- ఇటీవల హైదరాబాద్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం
- మృతి చెందిన తీగల కృష్ణారెడ్డి మనవడు కనిష్క్ రెడ్డి
- కనిష్క్ రెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మనవడు, మూసారాంబాగ్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సునరిత రెడ్డి కుమారుడు కనిష్క్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తెలిసిందే. హైదరాబాద్ అవుటర్ రింగ్ రోడ్డుపై కనిష్క్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. కనిష్క్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు. దాంతో తీగల

వివరాలు 2లో..



## మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

- పరేడ్ గ్రౌండ్ సాక్షిగా రేవంత్ అబద్ధాలు చెప్పారన్న హరీశ్ రావు
- మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్లు ఇచ్చి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- సీఎం, డిప్యూటీ సీఎం గోబెల్స్ ప్రచారంలో ఆరితేరిపోయారని విమర్శలు

వివరాలు 2లో..



## నాటో నుంచి అమెరికా వైదొలగాలి

- నాటో భవిష్యత్తుపై మస్క్ కీలక వ్యాఖ్యలు
- యూరోప్ రక్షణకు అమెరికా నిధులు సమంజసం కాదన్న మస్క్
- నాటో నిధులపై గతంలో ఆందోళన వ్యక్తం చేసిన ట్రంప్.



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్, ఉత్తర అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ నుంచి అమెరికా వైదొలగాలని సూచించారు. ప్రభుత్వ సామర్థ్య విభాగం సహ ఛైర్మన్‌గా ఉన్న మస్క్, అమెరికా నాటో నుంచి తక్షణమే నిష్క్రమించాలనే ఒక సోషల్ మీడియా పోస్ట్‌కు స్పందిస్తూ

వివరాలు 2లో..

## కేసీఆర్ కీలక నిర్ణయం.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్




**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యే కోటా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ పేరును ఖరారు చేశారు.

వివరాలు 2లో..

## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్రంలో భానుడు భగభగమంటున్నాడు. ఉదయం నుంచే ఎండ ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఎండ తీవ్రతతో పాటు వడగాల్పులతో

వివరాలు 2లో..

## ఛాతీ నొప్పితో ఆసుపత్రిలో చేరిన ఉప రాష్ట్రపతి... పరామర్శించిన ప్రధాని మోదీ



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ అస్వస్థతకు గురయ్యారు. ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయన ఢిల్లీ ఎయిమ్స్ లో చేరారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ప్రధాని మోదీ నేడు ఢిల్లీ ఎయిమ్స్ ను సందర్శించారు. చికిత్స పొందుతున్న జగదీప్ ధంకర్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఈ విషయాన్ని మోదీ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఉప రాష్ట్రపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని, ఆయన ఆరోగ్యం కోసం ప్రార్థిస్తున్నానని తెలిపారు. కాగా, 73 ఏళ్ల జగదీప్ ధంకర్ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని తెలుస్తోంది. ఎయిమ్స్ కార్టియాలజీ విభాగం ఆయనకు క్రిటికల్ కేర్ యూనిట్ లో చికిత్స అందిస్తోంది.

- ఢిల్లీ ఎయిమ్స్ క్రిటికల్ కేర్ యూనిట్లో ధంకర్ కు చికిత్స
- ఉప రాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న ఎయిమ్స్ కార్డియాలజీ విభాగం
- త్వరగా కోలుకోవాలంటూ మోదీ స్పందన

## ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఎట్టకేలకు ఒక మృతదేహం వెలికితీత

- గత నెల 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- 16 రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రమాదం జరిగిన 16 రోజులకు ఎట్టకేలకు ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహం బాగా కుళ్లిపోయి నుజ్జునుజ్జయిన స్థితిలో ఉంది. ఆ మృతదేహం టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది అని భావిస్తున్నారు. అయితే, అతడి కుటుంబ సభ్యులు గుర్తించిన తర్వాత ఓ నిర్ధారణకు రానున్నారు. కాగా, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షలు అందించనున్నట్టు తెలుస్తోంది. టన్నెల్ నుంచి వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టన్నెల్ ప్రమాదంలో మొత్తం 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే.

## ఎడిటర్ వ్యూ

# పదవులన్నీ ఇక వారికే.. పనిచేసిన వారికి తర్వాతేనా?

రెండు తెలుగు రాష్ట్రాలను వారసత్వ రాజకీయాలే శాసిస్తున్నాయి. కుటుంబ రాజకీయాలే ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల్లోనే ఇది ఎక్కువగా ఉంది. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీకి ఇది కొద్దిగా దూరమయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు మాత్రం వారసత్వ రాజకీయాలు అందిపుచ్చుకుంటున్నాయి. వారిదే హవా నడుస్తుంది. వారికే పార్టీ పగ్గాలయినా.. ప్రభుత్వ పదవులయినా.. పార్టీ జెండా మోసిన వారిని కాకుండా కుటుంబ సభ్యులకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. కానీ తప్పదు. వారు లేకుంటే నాయకత్వం లేదు. వారి వల్లనే పార్టీ నిర్మాణం దగ్గర నుంచి అవసరమైన అన్ని పనులు జరుగుతుండటంతో వారిని విస్మరించి, కాదని వేరే ఏమీ చేయలేని పరిస్థితి పార్టీ అధినేతలది.

**తెలంగాణలోనూ...**

తెలంగాణలో బీఆర్ఎస్ ఫక్తు కుటుంబ పార్టీగా ముద్ర పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన కుమారుడు కేటీఆర్ మంత్రిగా ఉన్నారు. మేనల్లుడు హరీశ్ రావు మంత్రిగా ఉన్నారు. కుమార్తె కల్వకుంట్ల కవిత రాజ్యసభ, పార్లమెంటు లేదంటే ఎమ్మెల్సీగానో పదవులు పొందారు. ఇక కేసీఆర్ సోదరుడు మేనల్లుడు సంతోష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీగా ఉన్నారు. ఇలా అందరూ వాళ్లే. ఇదే పదేళ్ల తర్వాత జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణమయిందన్న విశ్లేషణలు వినపడ్డాయి. అయినా అధికారం కోల్పోయిన తర్వాత కూడా ఆ నలుగురే పార్టీని నడుపుతన్నారు. అంతకు మించి వేరే ప్రత్యామ్నాయం లేదు. ఎందుకంటే వందల కోట్ల రూపాయల నిధులున్న పార్టీ బాధ్యతలను వేరే వారికి అప్పగించే సాహసాన్ని గులాబీ బాస్ చేయరనే చెప్పాలి.

**టీడీపీ, వైసీపీలోనూ...**

ఇక తెలుగుదేశం పార్టీలో కూడా ఏపీలో ఫక్తు వారసత్వ రాజకీయాలను నడుపుతుంది. మొన్నటి ఎన్నికల్లో ఐదు టిక్కెట్లు ఆ కుటుంబానికే దక్కాయి. చంద్రబాబు, లోకేశ్, నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురంద్రీశ్వరి, శ్రీభరత్ లు టిక్కెట్లు పొంది చట్టసభలకు ఎన్నికయ్యారు. మంత్రి వర్గంలోనూ నారా కుటుంబం నుంచి ఇద్దరున్నారు. పార్టీ పదవులను కూడా వారిద్దరే చూసుకుంటున్నారు. దీంతో ఒక కుటుంబం చేతిలోనే పార్టీ ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాగే విపక్ష నేత వైసీపీ అధినేతజగన్ కూడా అదే తరహా రాజకీయాల నుంచి వచ్చారు. తండ్రి వైఎస్ వారసత్వరాజకీయాలను అందుకుని సొంత పార్టీ పెట్టుకున్నారు. వైఎస్ షర్మిల ఏపీ కాంగ్రెస్ చీఫ్ పనిచేస్తున్నారు. ఇక అధికారంలో ఉన్నప్పుడు జగన్ బంధువులు అనేక మంది టిక్కెట్లు పొందారు. పదవులు సాధించుకున్నారు. ఇలా ఈ రెండు పార్టీలూ వారసత్వ రాజకీయాలకు పెద్దపీట వేసినట్లే కనపడుతుంది.

**జనసేనలోనూ...**

ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ అయినా వారసత్వ రాజకీయాలకు దూరంగా ఉంటారని భావిస్తే, ఆయన కూడా తనకుటుంబానికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న కామెంట్స్ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. నాదెండ్ల భాస్కర్ రావు వారసత్వాన్ని రాజకీయంగా ఆయన కుమారుడు నాదెండ్ల మనోహర్ అందిపుచ్చుకున్నారు. తాజాగా ఎమ్మెల్సీ పోస్టుకు నాగబాబు నామినేషన్ వేయడంతో కొణిదల కుటుంబంలో మూడో వ్యక్తి పదవి పొందేందుకు రెడీ అయినట్లే. పార్టీ కోసం కష్టపడ్డారన్న పేరు మీద నాగబాబును ఎంపిక చేయడంతో మరోసారి వారసత్వ రాజకీయాలు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. చిరంజీవి ఇప్పటికే కేంద్ర మంత్రిగా పనిచేసి రాజకీయాల నుంచి తప్పుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరికొద్ది రోజుల్లో నాగబాబు కూడా మంత్రి అయితే ఒకే కుటుంబం నుంచి కేబినెట్ లో ఇద్దరు ఉన్నట్లే అనుకోవాలి. వారసులకు తప్ప పోస్టుల ప్రాధాన్యత మరెవ్వరికీ లేదన్నది వాస్తవం.

# తప్పేంటో చూపించమంటే తోక ముడిచారు..

- మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్లు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వమని పేర్కొన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారత్ జోడో యాత్ర చేసిన రాహుల్ గాంధీ.. ఈ యాత్రలో దేశంలోని బలహీన వర్గాల కష్టాలను చూశారని.. అందుకే కులగణన చేసి జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలనేది రాహుల్

గాంధీ ఆశయమని తెలిపారు. అధికారంలోకి వస్తే బలహీన వర్గాల రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్ గాంధీ చెప్పారని.. దానికి మొదటి పునాది రాయి తెలంగాణలో పడిందని అన్నారు. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్?లో ఆదివారం (మార్చి 9) అఖిల భారత పద్మశాలి మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్?గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పద్మశాలీలు త్యాగంలో ముందుంటారని.. కొండా లక్ష్మణ్ బాపూజీ ఇందుకు ఉదాహరణ అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం పదవి త్యాగం చేసి.. ప్రత్యేక రాష్ట్రం కోసం నిలబడ్డాడని గుర్తు చేశారు. ఓ వ్యక్తి తెలంగాణ కోసం పార్టీ పెడితే ఆయనకు సొంత కుటుంబ సభ్యులే మద్దతు ఇవ్వలేదని.. అలాంటిది ఆ పార్టీకి కొండా లక్ష్మణ్ బాపూజీ సపోర్ట్ చేశారని పేర్కొన్నారు. నీడనిచ్చిన ఆయనను తెలంగాణ వచ్చిన తర్వాత నిలువనీడ లేకుండా చేశారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేండ్లు కొండా లక్ష్మణ్ బాపూజీకి సరైన గౌరవం ఇవ్వలేదని.. చివరకు ఆయన చనిపోతే కూడా మాజీ సీఎం కేసీఆర్ చూసేందుకు వెళ్లలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అలాగే.. టైగర్ నరేంద్రను ధృతరాష్ట్ర కౌగిలిలో ఖతం చేశారని విమర్శించారు. మేం అధికారంలోకి వచ్చాక టెక్స్ టైల్ వర్సిటీ ఏర్పాటు చేసి దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టి ఆయనను గౌరవించామని తెలిపారు. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ప్రకటించారు. పద్మశాలీల బతుకమ్మ చీరల బిల్లులు కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్?లో పెట్టిందని.. మేం వచ్చాక పెండింగ్ బకాయిలను క్లియర్ చేశామని తెలిపారు. పద్మశాలీల కోసం బీఆర్ఎస్ ఏం చేసిందని ప్రశ్నించారు. పద్మశాలీ బిడ్డ రాపోల్ భాస్కర్?ను రాజ్యసభకు పంపిన చరిత్ర కాంగ్రెస్?దని గుర్తు చేశారు. ఏం అవకాశం వచ్చినా.. పద్మశాలీలను ఆదుకునేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన చీరలు మహిళలు కట్టుకోలేదని.. అవి పొలాల దగ్గర పనికొచ్చాయని విమర్శించారు. అందుకే మేం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరల పంపిణీ ఆపేశామని క్లారిటీ ఇచ్చారు. అయితే.. నేతన్నలకు ప్రభుత్వ ఆర్డర్లను రద్దు చేసిన అప్రతిష్ట ఉండొద్దని భావించామని.. అందుకే మహిళ సంఘాల్లోని వారికి రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం.. ఆ చీరల తయారీ కాంట్రాక్ట్?ను పద్మశాలీలకు అప్పగిస్తామని తెలిపారు.

# మహిళా దినోత్సవ సభలో రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలే

**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళా దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ అగ్రనేత హరీశ్ రావు ధ్వజమెత్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సాక్షిగా పచ్చి అబద్ధాలు చెప్పారని... అబద్ధానికి ప్యాంట్, షర్టు వేస్తే రేవంత్ రెడ్డిలా ఉంటుందని విమర్శించారు. మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారని... ఆ రుణాలు ఎలా ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఒకవేళ రూ.21 వేల కోట్ల రుణాలు నిజంగానే ఇచ్చి ఉంటే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి తోడు డిప్యూటీ సీఎం (మల్లు భట్టి విక్రమార్క) కూడా గోబెల్స్ ప్రచారంలో ఆరితేరారని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిందే ఇస్తూ... రూ.21 వేల వడ్డీ లేని రుణం అని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలను కాంగ్రెస్ సర్కారు మరింత మోసం చేస్తోందని, ఇచ్చే రూ.5 లక్షల వడ్డీ లేని రుణం కూడా ఇప్పటివరకు విడుదల చేయలేదని ఆరోపించారు. ఇప్పట వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది గుండు సున్నా అని, కాంగ్రెస్ ప్రచారం అంతా బోగస్, డొల్ల అని హరీశ్ రావు విమర్శించారు. నిన్న మీ అబద్ధాలు వినలేక సభ నుంచి మహిళలు వెళ్లిపోయారని వెల్లడించారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అబద్ధాలు చెప్పడం మానుకోవాలని హితవు పలికారు.

# పార్టీకోసం కష్టపడ్డందుకు గుర్తింపు దక్కింది

- మొదటి పేజీ తరువాయి

అని చెప్పిన కాంగ్రెస్ కొత్త ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ చెప్పడంతో ఈలిస్టులో తన పేరు వస్తుందని ఊహించినట్లు అద్దంకి దయాకర్ చెప్పారు. AICC ఏ పదవి ఇచ్చినా బాధ్యత సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. గ్రామీణ స్థాయిలో కార్యకర్తలు కచ్చితంగా బాధ్యతగా పనిచేయాలి. అలా చేసిన వారిని పార్టీ కచ్చితంగా గుర్తింపు ఉంటుంది.. నాకు రిజర్వేషన్ ప్రాతిపదికన నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించలేదని అనుకుంటున్నాను.. పార్టీ కోసం కష్టపడ్డ కాబట్టి ఈ ప్రకటన చేశారని అద్దంకి దయాకర్ అన్నారు.

# కేసీఆర్ కీలక నిర్ణయం.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్

- మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఆదివారం (మార్చి 9) అధికారికంగా దాసోజు శ్రవణ్ పేరును బీఆర్ఎస్ పార్టీ ప్రకటించింది. నామినేషన్ దాఖలు చేసేందుకు సోమవారమే లాస్ట్ డేట్ కావడంతో ఒకరోజు ముందే కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించారు. సోమవారం (మార్చి 10) దాసోజు శ్రవణ్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ ప్రక్రియను దగ్గరుండి పర్యవేక్షించాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్?ని ఆదేశించారు కేసీఆర్. బీఆర్ఎస్ కంటే ముందే అధికార కాంగ్రెస్ పార్టీ కూడా తమ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను అనౌన్స్ చేసింది. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్?లను కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఖరారు చేసింది. నామినేషన్ దాఖలు చేయడానికి రేపు ఒక్కరోజే గడువు ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేయననున్నారు.

**కేసీఆర్ సైలెంట్ ప్లాన్..!**

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలో కేసీఆర్ సైలెంట్ స్ట్రాటజీ ప్లే చేసినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నిక రేసులో దాసోజు శ్రవణ్ పేరు మొదటి నుంచి ఎక్కడ వినబడలేదు. బీఆర్ఎస్ పార్టీ కూడా అతడిని ఎమ్మెల్సీ రేసులోకి పరిగణలోకి తీసుకున్నట్లు ఎక్కడ కనిపించలేదు. ఇప్పుడు పదవి కాలం ముగుస్తోన్న వారిలోనే మళ్లీ ఒకరికి కేసీఆర్ ఛాన్స్ ఇస్తారని గులాబీ వర్గాల్లో ప్రచారం జరిగింది. కానీ కేసీఆర్ అనూహ్యంగా దాసోజు శ్రవణ్?ను తెరమీదకు తీసుకొచ్చారు. మండలిలో బీఆర్ఎస్ తరుపున దాసోజు శ్రవణ్ పార్టీ వాయిస్ ?ను బలంగా వినిపిస్తాడనే నమ్మకంతోనే కేసీఆర్ అతడికి అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే అభ్యర్థి ఎంపిక విషయంలో గులాబీ బాస్ ఆచితూచీ వ్యవహరించారని టాక్. అందుకే ఎమ్మెల్సీ అభ్యర్థి విషయంలో దాసోజు శ్రవణ్ పేరు చివరి వరకు లీక్ కాకుండా చూసినట్లు సమాచారం.

కాగా, 2025 మార్చి 29తో ఎమ్మెల్యే కోటాలోని 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఐదు స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి 1 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా.. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలోని ఎమ్మెల్యేల బలాబలాల ప్రకారం.. అధికార కాంగ్రెస్ పార్టీకి 4 సీట్లు, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి 1 స్థానం దక్కనుంది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం.

# విజయశాంతికి ఎమ్మెల్సీ టికెట్

- మొదటి పేజీ తరువాయి

స్థానాలకు అభ్యర్థుల ఎంపిక కోసం కాంగ్రెస్ హైకమాండ్ కసరత్తులు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. తాజాగా ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులతో కాంగ్రెస్ అధిష్ఠానం నేడు జాబితా విడుదల చేసింది. ఇందులో నటి, మాజీ ఎంపీ విజయశాంతి పేరు కూడా ఉంది. విజయశాంతితో పాటు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ లను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పేర్కొంది. కాగా, ఖాళీ కానున్న ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్ కు దక్కనుండగా... నాలుగు కాంగ్రెస్ కు లభించనున్నాయి. ఈ నేపథ్యంలో, ముగ్గురితో జాబితా ప్రకటించిన ఏఐసీసీ... నాలుగో స్థానాన్ని మిత్రపక్షం సీపీఐకి కేటాయించింది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు మార్చి 20న పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## తీవ్ర వడగాలులు.. ఈ జిల్లాల ప్రజలకు వాతావరణ శాఖ హెచ్చరిక!

- మొదటి పేజీ తరువాయి

జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ లో రేపు పలు ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తాజాగా వెల్లడించింది.

అల్లూరి సీతారామరాజు జిల్లా లోని చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం, మారేడుమిల్లి, నెల్లిపాక, వైరామవరం మండలాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అలాగే.. పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి, గుమ్మ లక్ష్మీపురం, జియ్యమ్మవలస, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాల్లోనూ, ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వడగాలులు తీవ్ర ప్రభావం చూపుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు పగటి పూట బయటకు రావొద్దని వాతావరణ అధికారులు హెచ్చరిస్తున్నారు.

## తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కవిత

- మొదటి పేజీ తరువాయి

కృష్ణారెడ్డి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేడు తీగల కృష్ణారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. శోకసంద్రంలో ఉన్న కనిష్క్ రెడ్డి తల్లిదండ్రులను, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. అంతకుముందు, కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## న్యూజిలాండ్‌పై ఘన విజయం.. టీమ్ఇండియాదే ఛాంపియన్స్ ట్రోఫీ

- మొదటి పేజీ తరువాయి




భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఇది మూడోసారి. 2002లో శ్రీలంకతో కలిసి సంయుక్త విజేతగా నిలవగా.. 2013లో ఇంగ్లాండ్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్ బ్యాటర్లలో డారిల్ మిచెల్ (63), మైకేల్ బ్రాస్‌వెల్ (53౦) రాణించారు. రచిన్ రవీంద్ర (37), గ్లెన్ ఫిలిప్స్ (34), ఫర్వాలేదనిపించారు. విల్ యంగ్ (15), కేన్ విలియమ్సన్ (11), టామ్ లేథమ్ (14), మిచెల్ శాంట్నర్ (8) పరుగులు చేశారు. నాథన్ స్మిత్ 0 (1) నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్ 2, వరుణ్ చక్రవర్తి 2, రవీంద్ర జడేజా, షమి చెరో వికెట్ పడగొట్టారు.

## టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మృతి

సంగీత దిగ్గజం, ప్రముఖ గాయకుడు, టీటీడీ ఆస్థాన సంగీత విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూశారు. ఆయన వయసు 76 సంవత్సరాలు. తిరుపతిలోని తన స్వగృహంలో గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. గరిమెళ్ల మృతిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. గరిమెళ్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని వెల్లడించారు. సంప్రదాయ సంగీత ప్రపంచానికి గరిమెళ్ల మృతి తీరని లోటు అని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థాన విద్యాంసుడిగా గరిమెళ్ల విశేష సేవలందించారని బీఆర్ నాయుడు కొనియాడారు. వెయ్యికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన ఘనత గరిమెళ్ల సొంతం అని కీర్తించారు. వినరో భాగ్యము విష్ణు కథ, జగడపు చనువుల జాజర, పిడికిత తలంబ్రాల పెండ్లి కూతురు వంటి సుప్రసిద్ధ అన్నమాచార్య కీర్తనలకు ఆయన స్వరాలు సమకూర్చారని వివరించారు. సంప్రదాయ, కర్నాటక, లలిత, జానపద సంగీతంలోనూ ఆయన ప్రసిద్ధులు అని బీఆర్ నాయుడు వివరించారు.

## నాటో నుంచి అమెరికా వైదొలగాలి

- మొదటి పేజీ తరువాయి

ఈ వ్యాఖ్యలు చేశారు. యూరోప్ రక్షణ కోసం అమెరికా నిధులు చెల్లించడం సమంజసం కాదని ఆయన పేర్కొన్నారు. మార్చి 2న కూడా మస్క్ ఇదే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. నాటో, ఐక్యరాజ్యసమితి నుంచి అమెరికా వైదొలగాలని కోరుతూ సోషల్ మీడియాలో వచ్చిన పోస్ట్ తో ఆయన ఏకీభవించారు. 32 సభ్య దేశాలు కలిగిన నాటో తన 76వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో మస్క్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం నాటో విషయంలో గతంలో పలుమార్లు వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. జీడీపీలో కొంత శాతం రక్షణ కోసం ఖర్చు చేసే సభ్య దేశాలకు మద్దతు ఇచ్చే విధంగా అమెరికా తన విధానాలను రూపొందించుకోవాలని ఆయన అన్నారు. నిధులు చెల్లించని దేశాలను తాము రక్షించబోమని ట్రంప్ స్పష్టం చేశారు.

కాగా, 2023 చట్టం ప్రకారం, సెనేట్‌లో మూడింట రెండు వంతుల మెజారిటీ లేకుండా అధ్యక్షుడు ఏకపక్షంగా నాటో నుండి వైదొలగడానికి వీలు లేదు.

## న్యాయ విభాగము:జాతీయ లోక్ అదాలత్ నందు 7546 కేసులు పరిష్కారం,

**కడప పెన్ పవర్ మార్చి 9.** %=๐%:261395784/- (26 కోట్ల, 13 లక్షల, 95 వేల, 7 వందల, 84 రూపాయలు) మొత్తము కక్షిదారులకు చెల్లించడం జరిగినది.
రాష్ట్రస్థాయిలో వైయస్సార్ కడప జిల్లాకు 5 వ ర్యాంక్:
గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 08-03-2025 వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడినది. జిల్లా వ్యాప్తంగా 16 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగినది.
జాతీయ లోక్ అదాలత్ లో జిల్లావ్యాప్తంగా క్రిమినల్ 7231 కేసులు, 197 సివిల్ కేసులు మరియు 118 ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కారము కాబడినవి, %=๐%:261395784/- (26 కోట్ల, 13 లక్షల, 95 వేల, 7 వందల, 84 రూపాయలు) కచ్చిదారులకు చెల్లించబడినది.
కడప నందు 2109 కేసులు, పొద్దుటూరు నందు 2082 కేసులు, రాజంపేట నందు 933 కేసులు, రాయచోటి నందు 240 కేసులు, బద్వేల్ నందు 283 కేసులు, జమ్మలమడుగు నందు 1005 కేసులు, సిద్ధవటం నందు 137 కేసులు, రైల్వేకోడూరు నందు 157 కేసులు, పులివెందుల నందు 365 కేసులు, నందలూరు నందు 80 కేసులు, లక్కిరెడ్డిపల్లి నందు 26 కేసులు, కమలాపురం నందు 129 కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు పరిష్కరించబడినవి.
జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారానికి తోడ్పడిన న్యాయవాదులకు, రెవెన్యూ సిబ్బందికి, పోలీసు అధికారులకు, ఇన్సూరెన్స్ అధికారులకు, బ్యాంకు అధికారులకు, చిట్ ఫండ్ ప్రతినిధులకు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, బిఎస్ఎన్ఎల్ వారికి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులకు, పత్రిక విలేకరులకు, ఆల్ ఇండియా రేడియో కడప వారికి, రవాణాశాఖ అధికారులకు, ఎక్సైజ్ అధికారులకు, రైల్వే శాఖ అధికారులకు, అడ్వకేట్ క్లర్కు లకు, అగ్రికల్చరల్ అధికారులకు మరియు మిగతా శాఖల అధికారులు అందరికీ గౌరవ శ్రీమతి జి. శ్రీదేవి, గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరసా కు ఎస్సీ కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కెనా..?



**పెన్ పవర్ :ప్రతినిధి సూళ్లూరుపేట మార్చి 9.** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నమ్మకమైన వ్యక్తి, ఎన్ని ఆటు, పోటు లెదురైన తెలుగుదేశం పార్టీని వీడని వ్యక్తి మాజీ మంత్రి పరస వెంకటరత్నం. ఉన్నత చదువులు అభ్యసించి, ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యాగం చేసి రాష్ట్ర మంత్రిగా కొనసాగారు. నేడు ఆయన తెలుగుదేశం పార్టీ పాలనలో ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాల్లో దూరంగా ఉంటున్నారనే నియోజకవర్గ ప్రజల్లో అభియోగాలు ఉన్నాయి. 2024 ఎన్నికల్లో పోటీ చేయాలని సీటు కోసం ప్రయత్నించి కొత్తవారికి అవకాశం ఇవ్వడంతో నిరాశ చెందారు. ఎమ్మెల్యే అవకాశం లేకపోయినా పార్టీ అధిష్టానం సీనియారిటీ లెక్కలో జిల్లా, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కుతుందని ఆశించి ఆశ బంగానికి గురయ్యారు. ఆయన అనుచర గణం కూడా అప్పటినుండి తెలుగుదేశం పార్టీపై గుర్రు మంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో ఉండడంతో పార్టీ సీనియర్ నాయకుడిగా, ఎస్సీ సామాజిక వర్గం కోటాలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందా! ఈ పర్యాయం కూడా నిరాశే మిగులుతుందా అన్న అనుమానాలతో సులూరుపేట నియోజకవర్గంలోని ఆయన అనుచర గణం లెక్కలేసుకుంటున్నారు. ఇటీవల నామినేటెడ్ పదవి అంటూ ఓ వార్డు మెంబర్ లాంటి పదవిని ఇవ్వడంతో ఇది ఒక పదవే నా! ఆయన స్థాయికి తగ్గట్టు పదవి కాదని చర్చించుకున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో ఓ వర్గం మాత్రం పార్టీ అధిష్టానం ఈ పర్యాయమైన గుర్తించి ఎస్సీ సామాజిక వర్గ కోటాలో ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని... కేటాయిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. ఆయన రాజకీయ ప్రయాణం ఎమ్మెల్సీ కేటాయింపుల్లో తేలిపోతుందని కూడా చర్చ సాగుతోంది. ఆశ నెరవేరుతుందా! నిరాశ భంగం కలుగుతుందా కొన్ని రోజుల్లోనే రాజకీయ పదవుల కేటాయింపులకు తెర పడనుంది.

## మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ ఎస్ బి అంజాద్ భాష.





**కడప పిన్ పవర్ మార్చ్ 9.** దాడిలో గాయపడిన కడప రిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 39వ డివిజన్ సంబంధించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ భాషా ను పరామర్శించిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎస్.బి. అంజాద్ భాషా .
డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎస్. బి. అంజాద్ భాష .
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, జిల్లా ఉపాధ్యక్షులు దాసరి శివప్రసాద్, పీరు, బన తదితరులు ఉన్నారు.

## చలో తిరుపతి "కరపత్రాల" ఆవిష్కరణ:సంగటి మనోహర్ మహాజన్.



**కడప పెన్ పవర్ ప్రతినిధి మార్చి 9.** ఎస్సీ వర్గీకరణ, క్రిమీలేయర్ సహా ఇంకా అనేక రాజ్యాంగ హక్కులు కాపాడుకొనుట, ప్రజాస్వామ్య విలువలు పరిరక్షించుకొనుటకు సంబంధించిన అంశాలతో పాటు సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ, వ్యతిరేకిస్తూ ""హలో మాల.. చలో తిరుపతి"" అన్న ఒక సరికొత్త నూతన ""భావోద్వేగ మరియు సున్నిత"" పిలుపులో.. ఈ నెల 23 మార్చి 2025 న ఆదివారం, మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుపతి నగరంలోని స్థానిక నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ నందు "రాయలసీమ మాలల జే ఏ సి "ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన రాయలసీమ "మాలల సింహగర్జన/మహాగర్జన"" భారీ బహిరంగ సభను పెద్దఎత్తున విజయవంతం చేయమని నిర్వాహకులు మనస్ఫూర్తిగా కోరినదృష్ట్యా.. సామాజిక బాధ్యత నెరవేర్చుటలో భాగంగా.. ఆ మహత్తరమైన, మహెూన్నతమైన చారిత్రక కార్యక్రమానికి సంఘీభావంగా, మద్దతుగా.. నేడు కడప నగరంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి సమీపంలోగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రంవద్ద.. రాయలసీమ ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక, అధ్యక్షులు, జక్కం వెంకటరమణ/డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కడప, వ్యవస్థాపక అధ్యక్షులు, బండి ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యం మరియు నాయకత్వంలో.. వివిధ "బహుజన, మహాజన" పార్టీల, సామాజిక ప్రజాసంఘాల మరియు పౌర సమాజంతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.





ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మొదట %జీ.ఎ%. రమణ గారు.. మహాజన రాజ్యం పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, సంగటి మనోహర్ మహాజన్.. బండి ప్రసాద్ సహా ఆర్ పి ఐ పార్టీ, రాష్ట్ర న్యాయ సలహాదారు, ప్రముఖ న్యాయవాది, ఎల్లటూరి రమేష్ మరియు రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ సమన్వయకర్త, హైకోర్టు న్యాయవాది షేక్ అమీన్ పీర మాట్లాడడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్పిఐ రాష్ట్ర కార్యదర్శి, తోట రవికుమార్ గారు.. రాయలసీమ న్యాయ సలహాదారు మరియు న్యాయవాది, తాళ్లపల్లి రమేష్ . జిల్లా అధ్యక్షులు, ఎట్టి కిరణ్ కుమార్ . జిల్లా ప్రధాన కార్యదర్శి, దేవరపల్లి సునీల్ కుమార్ గారు.. కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి, గంగనపల్లి నరసింహులు గారు.. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మదనపల్లి రాజేంద్ర ప్రసాద్ గారు.. అన్నమయ్య జిల్లా బాధ్యులు, చోడవరం సుబ్బనర్సయ్య గారు.. మైదుకూరు బాధ్యులు, తీట్ల చిట్టిబాబు గారితో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవస్థాపక యువజననేత, బండి నవీన్ కుమార్ గ, వ్యవస్థాపక సభ్యులు, బండారి ఓబులేసు, వ్యవస్థాపక సభ్యులు, కొప్పల రామకృష్ణ మరియు ఎర్రదాసరి శేఖర్ .. రాయలసీమ ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల సంక్షేమ వేదిక యువజననేత, జక్కం రాకేష్, తదితరులు పాల్గొనడం జరిగిందని తెలియజేయుటకు ఎంతగానో సంతోషించడమైనదని మరియు అనందించడమైనదని ఈ సందర్భంగా నిజమైన మరియు స్వచ్ఛమైన భారతీయులు సహా సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు తెలియజేయడమైనది.
నూతన ప్రజాస్వామిక విప్లవ జైభీములు మరియు బుద్ధవందనాలతో
(సంగటి మనోహర్ మహాజన్)
వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు,
మహాజన రాజ్యం పార్టీ

## ధర్మవరంలో వైసీపీ నుండి బీజేపీలోకి పలువురి చేరిక.

ధర్మవరంలో భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు త్వరలోనే తీసుకుంటాం - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు.







**ధర్మవరం, మార్చి 9: రాయలసీమ కోఆర్డినేటర్ పెన్ పవర్.** ధర్మవరంలోని 33వ వార్డు ప్రముఖ వైసీపీ నాయకులు కుంచపు రవి మరియు గుండగుల నరేశ్, తమ అనుచరులతో, మిత్రబృందంతో కలిసి ఆదివారం భారతీయ జనతా పార్టీలో (బీజేపీ) చేరారు. వీరికి మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి బలమైన నాయకత్వంలో ధర్మవరం అభివృద్ధి చెందుతోందని, ఆ అభివృద్ధిని చూసి ఆకర్షితులైన కుంచపు రవి, గుండగుల నరేశ్ తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారని తెలిపారు. ధర్మవరం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో వీరు బీజేపీకి మద్దతు తెలిపారని హరీశ్ బాబు పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పై హరీశ్ బాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరం నియోజకవర్గంలో భూ కబ్జాలకు పాల్పడ్డాడు. "కేతిరెడ్డి ధర్మవరంలోని సందుల్లో తిరుగుతూ, ఎక్కడ అందమైన భవనాలు కనిపించినా వాటిని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చాలా చేశాడు, ప్రజా సంక్షేమం కోసం ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి, ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నాడు" అంటూ మండిపడ్డారు. ఇలాంటి భూ అక్రమాలకు పాల్పడే వ్యక్తులను ప్రజలు అంగీకరించలేదు అందుకే మొన్నటి ఎన్నికల్లో ఓడిపోయారని గుర్తు చేశారు. ధర్మవరంలో భూ కబ్జాదారుల పై కఠిన చర్యలు త్వరలోనే తీసుకుంటామని తెలియజేశారు. ధర్మవరం ప్రజలు నిజమైన నాయకత్వ లక్షణాలు ఉన్నటువంటి సత్య కుమార్ యాదవ్ గారిని ఎంచుకున్నారు కాబట్టే ఈరోజు ధర్మవరం అభివృద్ధి మార్గంలో నడుస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, సాకే ఓబులేష్, రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, బిజెపి మహిళ నాయకురాలు కంచం లీలావతి, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, కృష్ణాపురం జమీర్ అహ్మద్,అంగజాల రాజు, కుంచుపు నారప్ప, బోయ పెద్ద లింగమయ్య బ్రదర్స్, బీసీ నాయకులు తలారి లక్ష్మీనారాయణ, తాడిమర్రి మండల అధ్యక్షులు రాము, అప్రాచెరువు వీరనారప్ప, మరియు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క హిందువు కడపలో10 వ తేదిన జరిగే శాంతియుత ర్యాలీలో పాల్గొనాలి

**నందారపు చెన్న కృష్ణారెడ్డి**
**విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కడప.**

**కడప పెన్ పవర్ ప్రతినిధి మార్చి 9.** ఈ నెల 4 వ తేది రాయచోటి వీరబద్ర స్వామి పార్వేట ఉత్సవంలో జరిగిన దుర్ఘటన రాయచోటలో వరుసగా హిందువులపైన జరుగుతున్న దాడులు మరియు లక్షలాది మంది అన్నార్థుల కడుపు నింపుతున్న కడప జిల్లా జ్యోతి క్షేత్రంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కాశిరెడ్డి నాయన అన్నదాన భవన సముదాయాలను అటవీ శాఖ అధికారులు కూల్చివేత. మరియు కడప జిల్లా చెన్నూరులో హిందువులపై వరుసగా నెలకొన్న అసాంఘిక పరిస్థితులను నిరసిస్తూ. %ఎవూ% కేంద్ర.రాష్ట్ర పెద్దల చూచన మేరకు అన్ని హిందూ ధార్మిక సంఘాల సమిష్టి భాగస్వామ్యంతో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో రేపు అనగా 10.3.2025 తేది ఉదయం 9.30 కు కడప నగరం %% జంక్షన్ దగ్గర ఉన్న మృత్యుంజయ కుంట శివాలయం నుండి కడప కలెక్టర్ వరకు జరిగే శాంతియుత ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొని హిందూ సమాజం ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితులను కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రిగారికి వినతి పత్రాన్ని సమర్పించి మన హిందూ సమాజాన్ని కాపాడుకుందాం. కావున ఇదే ఆహ్వానంగా భావించి జిల్లా నలు మూలల నుండి భాధ్యతా యుతమైన భారతీయ పౌరులు అందరు ఈ శాంతి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అభ్యర్థిస్తూ.
ఇట్లు
మీ నందారపు చెన్నక్రిష్ణారెడ్డి. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు కడప జిల్లా





# ఎడ్ల బండి పోటీలలో విజేతను సత్కరించిన ముదునూరి





**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 9 :**ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పందెం పోటీలలో సీనియర్ విభాగంలో మొదటి స్థానం సాధించిన ధర్మవరం గ్రామానికి చెందిన జువ్వల సత్తిబాబు ను శాలువా తో సత్కరించిన అభినందించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ఢ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీ నానిపల్లి చంటి ,జువ్వల దొరబాబు ,తూపాటి బాబ్జి , మాజీ వైస్ సర్పంచ్ జువ్వల సత్యనారాయణ , దోమలంక బాబ్జి , సిద్ధ కాశీ ,జువ్వల కన్నారావు ,యాళ్ల ఏసు ,బావిశెట్టి సత్తిబాబు , జువ్వల నూకరాజు , కంద చిట్టిబాబు , రంగనాథం తాతిలు , తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ జర్నలిస్ట్ శివ ప్రసాద్ మృతిపై పలువురుతీవ్ర దిగ్భ్రాంతి

**నిజమైన పాత్రికేయ విలువలతో బ్రతికిన వ్యక్తి శివ ప్రసాద్**



**సీతానగరం, పెన్ పవర్, మార్చి 09:**తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి చెందిన వార్త రిపోర్టర్ , ఏపీయూడబ్ల్యూజే సభ్యులుగొలగోటి శివ ప్రసాద్ (45) మృతి పట్ల ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మండేలశ్రీరామమూర్తి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గోలకోటి శివప్రసాద్ గతకొంతకాలంగా ఊపిరితిత్తులు , గుండె సంభందిత తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొద్దిరోజులుగా బొల్లినేని ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం సాయంత్రం ప్రాణాలు విడిచారు.
శివప్రసాద్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ఎం.శ్రీరామమూర్తి తెలియజేసారు.

సీనియర్ రిపోర్టర్ శివప్రసాద్

కొత్తపేట మండలం గొలగోటి వారి పాలెం కావడం తో అక్కడ అంత్యక్రియలు కుటుంబ సభ్యులు నిర్వహించారు.పలువురి సంతాపం

సీనియర్ రిపోర్టర్ శివప్రసాద్ మృతి పట్ల పలువురు ప్రముఖులు, జర్నలిస్టు మిత్రులు సంతాపం ప్రకటించారు. రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, రుడ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వేరువేరు ప్రకటనలలో శివప్రసాద్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శివప్రసాద్ మృతికి సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలియజేశారు.

## రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావుకు సత్కారం



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 9 :**ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ చైర్మన్ గాను, రెడ్ క్రాస్ జాతీయ కార్యవర్గ సభ్యునిగాను ఎన్నికైన మన కాకినాడ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వై. డి. రామారావును కాకినాడ అర్బన్ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు ,కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన పేరా బత్తుల రాజశేఖర్ ఘనంగా సత్కరించారు.సిద్ధార్థ నగర్ లోని వై. డి. రామారావు నివాసగృహానికి వెళ్ళిన నాయకులు వై. డి. రామారావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేసి ఇది కాకినాడకు, మన జిల్లాకు ,రెడ్ క్రాస్ కు వారు అందించిన సేవలకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. కాకినాడ రెడ్ క్రాస్ ను అభివృద్ధి చేసిన విధంగానే రాష్ట్రంలో రెడ్ క్రాస్ ను అభివృద్ధి చేయగలరని ఆకాంక్షించారు. విజయవాడలో రాష్ట్ర శాఖ నూతన భవన నిర్మాణానికి రామారావు చేస్తున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నులకుర్తి వెంకటేశ్వరరావు, పెంకె శ్రీనివాస బాబా, కటకం శెట్టి బాబి మల్లిపూడి వీరు తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ 1 .డీలక్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో.. కడప టిడిపి జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాసరెడ్డి.






ఇఫ్తార్ విందులో మన నాయకులు తో
లయన్ పఠాన్ మన్సూర్ ఖాన్. టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు.

**కడప పెన్ పవర్ మార్చి 9.**
కడప నగరంలోని రెండవ గాంధీ బొమ్మ దగ్గర నెంబర్ వన్ డీలక్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం మరియు ఇఫ్తార్ విందు లో పాల్గొనడం జరిగింది. అల్మాస్పేట్ సర్కిల్ దగ్గరలో జైతున్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ప్రముఖ సేవా మరియు సంఘసంస్థ, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లయన్ పఠాన్ మన్సూర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





# 28 చలో ఢిల్లీ గోడపత్రం విడుదల




**కడప పెన్ పవర్ ప్రతినిధి మార్చి 9.**సంక్షేమ బోర్డును పునః ప్రారంభించాలని మార్చి 28 చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను విడుదల చేసిన ఎల్.నాగసుబ్బారెడ్డి. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి. ఉద్దె.మద్దిలేటి ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు. లింగన్న కడప జిల్లా ప్రధాన కార్యదర్శి. బి.రామాంజనేయులు. జిల్లా అధ్యక్షులు
దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డులు తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు లో పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ ను వెంటనే విడుదల చేయాలి. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగ సుబ్బారెడ్డి. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు ఉద్దె. మద్దిలేటి, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న జిల్లా అధ్యక్షులు బి రామాంజనేయులు డిమాండ్ చేశారు.
ఆదివారం ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప నగరంలోని ఏఐటీయూసీ ఆఫీసులో మార్చి 28న చలో ఢిల్లీ వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగ సుబ్బారెడ్డి. ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా గౌరవ అధ్యక్షులు ఉద్దె. మద్దిలేటి. జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న, జిల్లా అధ్యక్షులు బి. రామాంజనేయులు. మాట్లాడుతూ.
భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు అనేక సమస్యలతో జీవితాలు గడుపుతున్నారు. పని భద్రత, ఆరోగ్య భద్రత, ఆహార భద్రత లేక దుర్భరమైన జీవితాలు సాగిస్తున్నారు.కేంద్ర కార్మిక సంఘాలు అయిదు దశాబ్దాలు సుదీర్ఘ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం 1996 ను తెచ్చింది. చట్టం అమలుకు సుప్రీం కోర్టులో తీర్పునిస్తూ కార్మికులకు పని, ఆరోగ్య, ఆహార భద్రత కల్పించాలని, సహజ మరణం, ప్రమాద మరణం,ప్రమాదంలో అంగ వైకల్యం సంభవిస్తే ఆదుకోవాలని, సబ్సిడీతో కూడిన రుణాలు, పిల్లల చదువులకు అయ్యే ఖర్చులకు స్కాలర్ షిప్పులు, వైద్య సౌకర్యం, గృహ సౌకర్యం వంటి పథకాలు అమలు చేసి, ఆయా రాష్ట్రాలలో ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణ దారులు కాంట్రాక్టర్ల వద్ద నిర్మాణ వ్యయంలో ఒకటి లేక రెండు శాతం సెస్సు రూపంలో నిధులను వసూలు చేయాలని సూచించింది. సెస్ వసూలు చేసుకున్న గత రాష్ట్ర ప్రభుత్వ ఆ నిధులను ప్రభుత్వ అవసరాలకు దారి మళ్లించుకుని సంక్షేమ బోర్డును గాలికి వదిలేయటం జరిగిందన్నారు.ఈ తరుణంలో కూటమి ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునః ప్రారంభిస్తామని మేనిఫెస్టోలో పెట్టటం జరిగినది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డును పునః ప్రారంభిస్తారని ఆశతో కార్మికులందరూ ఓటు అనే ఆయుధంతో గత ప్రభుత్వాన్ని కిందకు బంపి కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించటం జరిగినది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తున్నప్పటికీ సంక్షేమ బోర్డు అమలు చేయకపోవడం అత్యంత బాధాకరమన్నారు. మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కడప నగర అధ్యక్షులు పి. సుబ్బరాయుడు,ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏసోబు, జిల్లా కోశాధికారి మన్నెం. నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు చల్ల.బాలాజీ,నగర నాయకులు ఎం. హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటంలోనే నిరంతరం కమ్యూనిస్టులు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు
- దేశంలో పెరిగిపోతున్న పేదరికం

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 9 :**అమర వీరుల స్ఫూర్తితో నిరంతరం ప్రజాసేవ చేస్తే ప్రజలు కమ్యూనిస్టులను తప్పనిసరిగా ఆదరిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఆదివారం కాకినాడ అన్నదాన సమాజంలో "నవ సమాజం కోసం" పుస్తకావిష్కరణ సభ సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వి శ్రీనివాసరావు ముఖ్యవక్తగా ప్రసంగించారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అంటే ఆ కాలంలో ప్రజా పోరాటాల చరిత్రే అన్నారు.
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో స్వాతంత్రోద్యమ కాలంలోనే కమ్యూనిస్టు బీజాలు పడ్డాయన్నారు.ఆనాడు కాకినాడ అన్నదాన సమాజంలో రహస్యంగా పార్టీ ఏర్పడిందన్నారు.1934-1964 మధ్య జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాలను వివరిస్తూ సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వ శేషబాబ్జీ "నవ సమాజం కోసం" పేరుతో పుస్తకం రచించడం అభినందనీయమన్నారు. కమ్యూనిజం అంతరించిపోయిందని ప్రచారం జరిగిన అమెరికాలోనే కమ్యూనిస్టుల పేరు వింటేనే అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఉలిక్కి పడుతున్నారని తెలిపారు. ప్రపంచంలో దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరం అవుతున్న నేపథ్యంలో ప్రజలు ఎర్రజెండా వైపు చూస్తారని, అమరుల స్ఫూర్తితో ప్రజల నుండి నేర్చుకుని ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవాలన్నారు.
డాక్టర్ చెలికాని స్టాలిన్, పి చిరంజీవినీ కుమారిలతో పాటు సిపిఐ నాయకులు తాటిపాక మధు, బోడకొండ, కె సత్తిబాబు, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి జె వెంకటేశ్వర్లు, లిబరేషన్ నాయకులు గౌడుగు సత్యనారాయణ, చిన్నబిల్లి నాగేశ్వరరావు, సిపిఐ ( ఎంఎల్) నాయకులు నాగరాజు, కొండ దుర్గారావు, సిపిఎం తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శి టి అరుణ్ తదితరులు మాట్లాడారు. దేశాన్ని మతోన్మాద శక్తుల బారినుండి కాపాడుకోవాలన్నారు. ఐక్య ఉద్యమాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎన్నో కమ్యూనిస్టు చారిత్రక ఘట్టాలను సేకరించి పుస్తకాన్ని ప్రచురించిన శేషబాబ్జీ కృషిని అభినందించారు. కమ్యూనిస్టు ఉద్యమం అమరులైన నాయకుల కుటుంబ సభ్యులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది. సభా ప్రాంగణంలో అమరుల ఫోటోలతో పాటు వారి గురించి క్లుప్తంగా తెలియచేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభకు ముందుగా అమరులకు నివాళులు అర్పించారు.ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎవి నాగేశ్వరరావుతో పాటు రచయిత దువ్వ శేషబాబ్జీ, జిల్లా కమిటీ సభ్యులు జి బేబిరాణి, కెఎస్ శ్రీనివాస్, సిహెచ్ రమణి, సిహెచ్ రాజ్ కుమార్, నీలపాల సూరిబాబు, నగర కమిటీ సభ్యులు కె సత్తిరాజు, మలక వెంకట రమణ, దుంపల ప్రసాద్, కె నాగ జ్యోతి, సిహెచ్ వేణు, డి క్రాంతి కుమార్, చంద్రావతి, చంద్రమళ్ళ పద్మ, రాజా, అప్పారెడ్డి, అజయ్, చిన్న, సింహాచలం, రొంగల ఈశ్వరరావు, పద్మ, రాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పలివెల వీరబాబు ఆహ్వానం పలుకగా, ఎం రాజశేఖర్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ప్రజా నాట్య మండలి కళాకారులు ఆలపించిన అభ్యుదయ గీతాలు అలరించాయి.

# అమ్మ అంటే త్యాగమేనా? కాదు మరో దేవత...!



- ఒక అమ్మ కథ !
- సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి సేకరణ. ?????

**పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చ్ 9.**
మనలో అమ్మ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి? అందరికీ ఇష్టమే కదా! అందుకే ఇది పేరుకి ఆధ్యాత్మిక వేదిక అయినప్పటికీ... ఇది అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ చదవవలసిన "ఒక అమ్మ కథ"..!
కొన్ని నెలల క్రితం, మా ఇంట్లో కొత్తగా ఒక పనిమనిషి చేరింది, నాకు పనిమనిషి అన్న పదం పలకడం ఇష్టం ఉండదు, మీకందరికి అర్థం కావటానికి ఇలా రాశాను ఇక ముందు ఈ కథలో ఈ పదాన్ని ఉపయోగించను. ఆవిడ పేరు పార్వతమ్మ.
మూడు నాలుగు రోజుల తరువాత అడిగా...
"అమ్మా! ఎక్కడ మీ ఇల్లు, ఎంత మంది పిల్లలు?" అని.
"ముగ్గురు అమ్మాయిలు అండి," అని చెప్పింది.
"పెళ్లిళ్లు అయ్యాయా అమ్మా!" అని అడిగాను.
"లేదండి ఇంకా చదువుకుంటున్నారు."
"ఓహో, ఏం చదువు కుంటున్నారు?"అని క్యాజువల్ గా అడిగాను.
"పెద్ద అమ్మాయి ఎం ఎస్ సి, ఆర్గానిక్ కెమిస్ట్రీ చేసి డిగ్రీ కాలేజ్ లో కాంట్రాక్ట్ లెక్చరర్ గా చేస్తోంది బాబు అంది?"
"ఆఁ అంటూ ఆశ్చర్యంగా నోరు తెరిచా"
"రెండో అమ్మాయి ఎం ఎస్ సి..,కంప్యూటర్స్ మొదటి సంవత్సరం,మూడో అమ్మాయి డాక్టర్ రెండో సంవత్సరం," అంది.
ఆ అని నోరు వెళ్ల బెట్టా. "నర్సింగా!" అన్నాను కించిత్ అనుమానంగా.
"కాదు సార్ ఎం బి బి ఎస్.," అంది.
నాకు అర్థం కావటం లేదు, ఈవిడ ఏమంటోంది, ఏం మాట్లాడుతోంది. ఈవిడకు తను ఏం మాట్లాడుతోందో అర్థం అవుతోందా.... అనుకున్నాను.
అనుమానం తీరక మళ్ళీ అడిగా, మళ్లీ పార్వతమ్మ నుండి అవే సమాధానాలు.
"ఎం బి బి ఎస్. ఫ్రీ సీటా?" అని అడిగా.
"అవును సార్, ఫ్రీ సీట్ యే, కానీ అదేదో బిల్డింగ్ ఫీజ్ అంటా, దానికే సర్ అది కట్టటానికే తంటాలు పడుతున్నాను!" అంది.
"ఏ స్కూలులో చదువుకున్నారు అమ్మా మీ పిల్లలు?" అని అడిగాను ఉత్సుకతతో...
"ఇక్కడే, మన వీధి బడిలోనే 10వ తరగతి వరకు!" అంది తను.
"లాంగ్ టర్మ్ గట్రా వెళ్లిందా, ఎంబీబీస్ అమ్మాయి!" అని అడిగా.
"ఏం లేదయ్యా, మాములు కాలేజ్ యే, నాకు ఈ చదువుల గోల ఏం తెలీదయ్యా, ఇప్పుడు ఇప్పుడే కాస్త నోరు తిరుగుతోంది."
"ఏం చదువుకున్నావు అమ్మా నువ్వు?" అని అడిగాను తనను.
"రెండులోనే మానేశానయ్యా, నాకు కూడికలు, తీసివేతలు కూడా రావు. చాలా కష్టాలు పడ్డాను పిల్లలను ఈ స్థాయికి తీసుకురావటానికి!"
"మీ ఆయన ఏం చేస్తాడు?"అని అడిగా.
"ఆయనా అందరి లాగే, ఇంటి విషయాలు ఏం పట్టవు ఆయనకి, ఆయన చేసిన పనికి వచ్చిందంతా త్రాగటానికే ఖర్చు పెడతారు, 100 రూపాయలు సంపాదిస్తే 10 రూపాయలు ఇంట్లో ఇవ్వడం కూడా గగనమే. ఇప్పుడు ఇప్పుడు కొంచం మారుతున్నడు, పాప డాక్టర్ కోర్స్ లో చేరిన తరువాత."
"మా పెద్ద అమ్మాయిని ఏడో తరగతిలో చదువు మానిపించేసా, కానీ వాళ్ల టీచర్ ఇంటికి వచ్చి, నన్ను మందలించి, 'మంచి తెలివి గల అమ్మాయి, చక్కగా చదువుకొంటోంది' అని చెప్పి బడికి తీసుకొని వెళ్ళింది. అప్పటికి అర్థం అయ్యింది నాకు, నా పిల్లలు తెలివి గల వాళ్ళు అని, నా పిల్లల చదువులు ఆగకూడదు అని%ౕ%. పనిచేయటానికి ఇంకో రెండు ఇళ్ళు ఎక్కువ ఒప్పుకోవటం మొదలు పెట్టా."
"ఇంట్లో సరిగ్గా కరెంట్ కూడా ఉండేది కాదు, రెండు మూడు నెలలు బిల్ కట్టలేక పోయే దాన్ని, పిల్లలు అలాగే బుడ్డి దీపాల్లో చదువుకున్నారు!"
"ఇప్పుడు కాస్త పర్వాలేదు, పెద్ద అమ్మాయి కాస్త సంపాదిస్తోంది. ఎలాగో కిందా మీదా పడుతున్నాను!" అంది.
నాకు నోట మాట రాలేదు. ఒక చదువుకోని మహిళ, భర్త త్రాగుబోతు, ఇంతగా కష్టపడి పిల్లలను ఇంతగా వృద్ధిలోకి తెచ్చిందా.
లక్షలు, లక్షలు ఫీజులు పోస్తుంటే నాపిల్లలు అస్సలు చదవట్లేదు. నా పిల్లలు వీళ్ళలో సగం చదువుకున్నా చాలు అనుకున్నా.
అంతే, నాకు అర్జంట్ గా 'వీళ్ళ ముగ్గురు పిల్లలని కలవాలి' అనిపించింది. "నేను మీ ముగ్గురు అమ్మాయిలతో మాట్లాడాలి, నాకు పరిచయం చేయగలవా అమ్మా!" అని అడిగా, అలా మా పిల్లలను కూడా వారికి చూపించినట్లు ఉంటుంది అన్నాను.
నేను అడిగినట్లే, పార్వతమ్మ ముగ్గురు పిల్లలను తీసుకొని సాయంత్రం మా ఇంటికి వచ్చింది. పిల్లలు ముగ్గురు వాళ్ళ అమ్మతో పాటు నేలపై కూర్చున్నారు. నా మనస్సు చివుక్కుమంది. ఎంతగానో బ్రతిమాలితే గాని, కుర్చీలపై కూర్చో లేదు.
పార్వతమ్మ మాత్రం నేల పైనే. నేను వారిస్తే 'నాకు అలవాటే సారూ!' అంది, మళ్లీ తనే మాట్లాడుతూ 'నా పిల్లలు నాలా మిగిలి పోకూడదు అనే ఈ నా శ్రమ అంతా. మీలాంటి గొప్ప వాళ్ళతో పాటు సరిసమానంగా కూర్చున్నారు చూడండి, ఇది చాలు,' అంది ఆ తల్లి కళ్ళలో నీళ్లతో.
"నేను కాదు, వీళ్లు కాదు, నువ్వు గొప్ప దానివి అమ్మా!" అన్నాను నేను.
మొదటి పది నిమిషాలు ముగ్గురు ముడుచుకునే బిడియంగా కూర్చున్నారు, తరువాత కొంచం కొంచం మాట్లాడ్డం మొదలు పెట్టారు. తాము పడిన కష్టాలు, పడుతున్న కష్టాలు, ఎలా సీట్లు తెచ్చుకొంది, ఎంతో కొంత స్కాలర్షిప్ లు రావటం, అవి ఫీజులు పుస్తకాలకు సహాయ పడ్డం. అన్నీ చెప్పారు, నిజంగా ఇలాంటి వారే ఉచిత పథకాలకు అర్హులు అనిపించింది నాకు!
వీళ్లకు ఏదన్నా సహాయం చేద్దాం అని గట్టిగా మనసులో అనుకున్నా. పిల్లలని 'మీకు ఏం కావాలి?' అని అడిగా, వాళ్ళు ఎంత అణకువగా ఉన్నారో, అంతకంటే ఎక్కువ ఆత్మవిశ్వాసం, ఆత్మాభిమానం మెండుగా ఉన్నాయి. ఏమి అడిగినా, 'ఆహా వద్దు అనే సమాధానం.'
నేను, నా అర్ధాంగి అడగంగా, అడగంగా,
'ఒక టూ వీలర్ తీపించండి, ముగ్గురం కలిసి ఉపయోగించుకుంటాం, మీకు నెల నెలా ఇస్తాం, మేము లోన్లో తీసుకోలేము, అనవసరమైన వడ్డీ అన్నారు. టూ వీలర్ ఉంటే, కాస్త సౌలభ్య%శీ%గా ఉంటుంది, సగం డబ్బులు ఆటోలకు అయి పోతున్నాయి, మా ఏరియా దగ్గర షేర్ ఆటోలు దొరకవు, దొరికే స్టాప్ వరకు నడచి అలిసిపోవటం, సమయం కూడా వ్యర్థం అవుతున్నాయి. %ఒశీ% వీలర్ ఉంటే అలిసిపోము, మిగిలిన సమయాన్ని చదువుకునేందుకు ఉపయోగించుకుంటాము.' అన్నారు.
టు వీలర్ తీపించా మొత్తం డబ్బులు కట్టి,
ఒక తొమ్మిది నెలల్లో నాకు ఒక పైసా వదలకుండా మొత్తం తీర్చేశారు, ఒక పది వేలు ఉంచుకోండి అని అన్నా వినకుండా.
పెద్ద అమ్మాయి మిగిలిన ఇద్దరినీ డ్రాప్ చేసిన తరువాత తన కాలేజ్ కు వెళ్లి పోతుంది. మళ్ళీ ఇద్దరని పికప్.
పెద్ద అమ్మాయి %జీూ% పోస్టులకు సన్నద్ధం అవుతోంది. రెండో అమ్మాయి సాఫ్ట్వేర్ ఫీల్డ్ వైపు వెళ్ళాలి అని.
చెప్పటం మరిచా ఇప్పుడు పెద్ద అమ్మాయి మా పిల్లలకు హోమ్ ట్యూటర్. ప్రతి రోజు రెండు గంటలు.
ఏదో సినిమాలో 'అమ్మకంటే పెద్ద యోధురాలు ఎవరు ఉండరు!' అంటాడు హీరో, మనకు తెలియని పార్వతమ్మ లాంటి యోధురాళు ఎందరో..!
ఒకసారి పార్వతమ్మతో అన్నా, 'ఇంకో రెండు సంవత్సరాలు కష్టం మీకు, తరువాత పిల్లలు చూసుకుంటారు మిమ్మల్ని!' అని,
'ఏం సారూ నన్ను పనిలో నుంచి తీసేయ్యాలి అనుకుంటున్నారా, నా ఒంట్లో శక్తి ఉన్న%శీ%త వరకు నేను నా పని మానను.
పార్వతమ్మని అడిగా, 'మీ ఆయన మీద కోపం లేదా?' అని,
'లేదు అన్నా, పిల్లలకు ఉంది, అయినా వీళ్ళు తమ చదువులు అయిపోయి, పెళ్లిళ్లు చేసుకొని వెళ్లి పోతే తను-నేనే కదన్నా, కోపాలు, తాపాలు పెట్టుకుంటే అవుతుందా?' అని సమాధానం.
చిన్న చిన్న వాటికి గొడవలు పడి విడి పోతున్న జంటలకు ఈమె పెద్ద సమాధానం.
ఒక సారి పెద్ద అమ్మాయి అంది, 'మా నాన్న తన స్నేహితుల ముందర మా గురుంచి గొప్పగా చెబుతుంటాడు, అక్కడే ఆయన మొహం ముందరే వారికి చెబుతాం, 'ఇదంతా మా అమ్మ కష్టం' అని!
ఎందరో అమ్మల నిజమైన కథ!
అమ్మేగా కనగలదు అంత గొప్ప అమ్మని!
అమ్మేగా ఆదిస్వరం ప్రాణమనే మాటకు
%ౕ%సేకరణ.

**సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ .**

# ఏకశిలా నగరి లో టీటీడీ చైర్మన్ B R నాయుడు పర్యటన.



**పెన్ పవర్ మార్చి 09:**ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి మహా సంప్రోక్షణలో భాగంగా టిటిడి చైర్మన్ డిఆర్ నాయుడు గారు బంగారు కలశాన్ని ఆలయం లో ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానంతరం చైర్మన్ గారు మాట్లాడుతూ ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం అనేది కొన్ని సంవత్సరాల తర్వాత శ్రీరాములవారికి ముఖ్యమైన పుణ్యక్షేత్రంగా నిలిచిపోతుందని చెప్పుకొనిచ్చారు.
ఈ ప్రాంతానికి నేను రావడం ఇదే మొట్టమొదటిసారి ఇక్కడికి రావడానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారే కారణం అని.ఆయన నాకు చిన్నప్పటినుండి స్నేహితులు కాబట్టి ఆయన వ్యక్తిత్వం ముందుచూపుతనం నాకు బాగా తెలుసు, అందుకే రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ కి శ్రీరాముల వారి కి శ్రీరామనవమి సందర్భంగా కళ్యాణోత్సవం జరపడానికి ప్రాచీన ఆలయమైన ఒంటిమిట్టనే సూచించడం జరిగింది.
భద్రాచలంలో గోదావరి నది ఏ విధంగా భద్రాద్రి రాముడు కి అలంకార ప్రాయంగా ఉంటుందో అలాగే





ఒంటిమిట్ట కు 250 ఎకరాల చెరువు ఈ రామాలయానికి ఒక అలంకరణగా యాత్రికులకు పర్యాటక ప్రాంతంగా వెలసినది అని అన్నారు.
అదే విధంగా శ్రీరామనవమికి జరిగే కళ్యాణం ఉత్సవానికి ముఖ్యమంత్రివర్యులు కుటుంబ సమేతంగా ముత్యాల తలంబ్రాలు సమర్పించడం జరుగుతుందని,దాదాపు 70 వేల మంది భక్తులు ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే అవకాశం ఉన్నందున,వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని భక్తులకి మంచినీరు మజ్జిగ అన్న ప్రసాదాలతో పాటు వైద్య సదుపాయాలు రక్షణ కల్పించడానికి పోలీస్ డిపార్ట్మెంట్ వారు సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.





భద్రతా ఏర్పాట్లు దృశ్య ముందుచూపుతనంతో పనిచేయాలని, ఏమాత్రం అలసత్వం వహించిన ఊరుకునే ప్రసక్తి లేదని, అధికారులకు తెలిపారు.
అలాగే స్థానిక రాజకీయ నాయకులను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చెప్పుకొచ్చారు.అలాగే మీడియా ప్రతినిధులకు కుటుంబ సమేతంగా కళ్యాణం తిలకించుటకు వీఐపీ కార్డులను ఆర్డిఓ గారు ఇవ్వవలసినదిగా ఆజ్ఞాపించారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు కడప ఆర్డీవో కడప డిఎస్పి మరియు సంబంధిత సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మార్చి 14 పిఠాపురం లో జరుగుతున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం.

జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి పిలుపు..



**( శ్రీకాళహస్తి/ మార్చి 9 పెన్ పవర్ ప్రతినిధి)**
ఈ నెల 14న పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కొట్టే సాయి పిలునిచ్చారు. ఈ రోజు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయం లో ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి ఆవిర్భావ సభ పోస్టర్ను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేసేందుకు నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నియోజకవర్గం నుంచి తరలిరావాలని కోరారు.
ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, నాయకులు కుమార్,మహేష్,గరికపాటి చంద్రాగారు ,ప్రతాప్ పగడాలసుధాకర్ నక్క ప్రసాద్,అరిగల వేణు, ఈర్ల చిరంజీవి,ఢిల్లీ బాబు,పసుపులేటి నవీన్,లీలాధర్,బాలాజీ,లోకేష్ మరియు కాపునాడు నాయకులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ లో ఎమ్మెల్యే డా.పాశిం సునీల్ కుమార్



**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 09.**
హైదరాబాద్: హైటెక్ సిటీలోని మాధాపూర్లో జరిగిన ఏఎమ్ఆర్ కంపెనీ అధినేత మహేశ్వర రెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో గూడూరు శాసన సభ్యులు డాక్టర్.పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించిన ఆయన, శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో స్నేహపూర్వకంగా ముచ్చటించిన డాక్టర్.సునీల్ కుమార్, వేడుకలో భాగంగా ఇతర ప్రముఖులతో సైతం కలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని వేడుకను మరింత గౌరవప్రదంగా చేశారు.

## మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ వితరణ




**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 09.**నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేసిన ట్రస్ట్ ప్రతినిధులు గూడూరు: గూడూరు పట్టణంలోని చర్చి వీధిలో ఉన్నటువంటి 70 మంది నిరుపేద మహిళలకు ఆదివారం ఉదయం మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కాటన్ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దిన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ మాసంలో రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకొని నిరుపేద నిరాశ్రయులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని ఇది 16వ సంవత్సరము అని అన్నారు ముందుగా చర్చి వీధి పాత బస్టాండు గాంధీనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి మహిళలకు దుస్తులు పంపిణీ చేయడం ఆనవాయితీ అని అలాగే షాదీ మంజిల్లో 12 వ తేది బుధవారం ఉదయం 9 గంటలకు 786 దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దీన్, సంస్థ ప్రతినిధులు మొహమ్మద్ అన్వర్ భాయ్,షేక్ అబ్దుల్ రెహమాన్, కరిముల్లా, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పద మరణం: హెూటల్ గదిలో మిస్టరీ!?



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని ఓ హెూటల్ గదిలో ఎన్ఆర్ఐ మహిళ అనుమానాస్పదంగా మరణించడం స్థానికంగా సంచలనం సృష్టించింది. ఆమె మరణానికి సంబంధించిన అనేక అనుమానాలు తలెత్తుతుండటం, భర్త, పిల్లలు అమెరికాలో ఉండటం మరింత మిస్టరీగా మారింది. ఈ ఘటన గురువారం చోటుచేసుకోగా శనివారం వెలుగు చూడటం దీనిపై మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ఈ మహిళ ఎవరు?**

సీతమ్మధారకు చెందిన 48ఏళ్ల ఈ మహిళ అమెరికాలో స్థిరపడ్డారు. విశాఖకు చెందిన డాక్టర్ శ్రీధర్ (52) కూడా అమెరికాలోనే స్థిరపడ్డారు. వీరి మధ్య స్నేహం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల మహిళ విశాఖకు రావటానికి కారణం ద్వారకానగర్‌లోని ఒక ప్రైవేటు స్థలాన్ని లీజ్ ఒప్పందం చేసుకోవడమే. శ్రీధర్ కూడా నెల క్రితమే విశాఖకు వచ్చి, హెూటల్ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆమె కూడా అదే హెూటల్ గదిలో ఉంటుండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

**శ్రీధర్ ఫిర్యాదు ఏమిటి?**

గురువారం మధ్యాహ్నం బాత్రూంలోని షవర్‌కు ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య చేసుకున్నట్లుగా శ్రీధర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు త్రీ టౌన్ సీఐ తెలిపారు. అయితే బాత్రూంలో ఉరి వేసుకున్న దాఖలాలు లేవని, ఆమె అనారోగ్యంతో మరణించినట్లు మరో స్టేట్ మెంట్ ఇచ్చారు. దీనిపై విచారణ జరిపే క్రమంలో డాక్టర్ శ్రీధర్ ఫోన్‌లో ఉన్న కొన్ని వీడియోలు బయటకు రావడం, వారిద్దరి మధ్య గొడవ జరిగినట్లు సమాచారం అందడం మరింత అనుమానాస్పదంగా మారింది.

**ఆత్మహత్యా? హత్యా?**

ఈ పరిణామాల నేపథ్యంలో ఆమె మానసిక ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్నారా? లేక హత్యకు గురయ్యారా? అన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పోస్టుమార్టం టైంకి శరీరం ఉబ్బిపోయి ఉండటంతో పాటు, దుర్వాసన వస్తోందని మార్చురీ వర్గాలు పేర్కొన్నాయి. మహిళ భర్త అమెరికా నుంచి విశాఖ రానున్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా మరణానికి గల అసలు కారణం తెలియనుంది. ఈ సంఘటన విశాఖలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పోలీసులు ప్రస్తుతం ఈ కేసును లోతుగా విచారణ చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక వచ్చేదాకా ఏ విషయంపైనా తుది నిర్ణయానికి రావడానికి వీలు లేదని పోలీసులు తెలిపారు. మహిళ మృతితోపాటు, ఆమెకు, శ్రీధర్ మధ్య ఉన్న సంబంధం, గొడవల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

దీనిపై పోలీసులు ఇప్పటివరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫస్ట్ ప్లేస్: ఏపీలో బీపీ కేసులు కోనసీమ జిల్లా.. షుగర్ లో క్రిష్ణా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో బీపీ పేషెంట్లు.. షుగర్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వీలుగా ఏపీలో మూడు సర్వేలు నిర్వహిస్తున్నారు. బీపీ.. షుగర్.. క్యాన్సర్ కు సంబంధించి ఏపీలో ఎంత మందిఇబ్బంది పడుతున్న వైనాన్ని గుర్తించేందుకు నిర్వహిస్తున్న ఈ సర్వేల్లో రెండు సర్వేల ఫలితాలు వెలుగు చూశాయి. అందులో షాకింగ్ నిజాలు బయటకు వచ్చాయి.ఈ రిపోర్టు ప్రకారం ఏపీలో 14.73 శాతం మంది బీపీతో.. 11.78 శాతం మంది షుగర్ తోనూ బాధ పడుతున్నట్లుగా గుర్తించారు. బీపీలో కోనసీమ జిల్లా మొదటిస్థానంలో ఉండగా.. షుగర్ వ్యాధిలో క్రిష్ణా జిల్లా మొదటి స్థానంలో ఉన్నట్లుగా గుర్తించారు. రాష్ట్రంలోని 18 ఏళ్లు దాటిన వారు 4.09 కోట్ల మంది ఉండగా.. వీరి నుంచి సేకరించిన సమాచారంతో ఈ వివరాలు బయటకు వచ్చాయి.ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక ప్రశ్నావళి ద్వారా కుటుంబ సభ్యుల వివరాల్ని సేకరించి.. పరీక్షలు చేస్తున్నారు. అనుమానిత లక్షణాలు ఉన్న వారిని స్థానిక వైద్యాధికారి మరోసారి టెస్టులు చేసి నిర్ధారిస్తున్నారు. ఇప్పటివరకు చేసిన సర్వేలో బీపీ.. షుగర్ కేసులు అధికంగా కోస్తా జిల్లాల్లోనే ఎక్కువగా ఉన్నాయని తేల్చారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. గిరిజనులు ఎక్కువగా ఉండే అల్లూరి సీతారామరాజు.. పార్వతీపురం మన్యం జిల్లాతో పాటు రాయలసీమ జిల్లాలు ఈ ఆరోగ్య సమస్యలు తక్కువగా ఉన్నట్లుగా గుర్తించారు.ఉప్పు తక్కువగా తినేవారు.. శారీరక శ్రమ ఎక్కువగా చేసే ప్రజలు ఉన్న జిల్లాల్లో అనారోగ్య సమస్యలుతక్కువగా నమోదవుతున్నట్లుగా తేల్చారు. బీపీ ఎక్కువగా ఉన్న 5 జిల్లాల్లో కోనసీమ 19.3 శాతం.. క్రిష్ణా 18.5 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 18.1 శాతం.. ఏలూరు జిల్లా 17.4 శాతం.. బాపట్ల జిల్లా 16.6 శాతం ఉండగా.. బీపీతో బాధ పడుతున్న వారు తక్కువగా ఉన్న జిల్లాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా 7.6 శాతం.. కర్నూలు 7.6 శాతం.. అనంతపురం 7.8 శాతం.. శ్రీసత్యసాయి 7.9 శాతం.. పార్వతీపురం మన్యం 9.3 శాతం ఉన్నట్లుగా గుర్తించారు.షుగర్ లో టాప్ ఐదు జిల్లాల విషయానికి వస్తే క్రిష్ణా జిల్లా 14.9 శాతం.. బాపట్ల జిల్లా14.2 వాతం.. గుంటూరు 14.3 శాతం.. పశ్చిమగోదావరి జిల్లా 14 శాతం మంది బాధ పడుతున్నట్లు గుర్తించారు. అదే సమయంలో అతి తక్కువ షుగర్ కేసులు నమోదైన జిల్లాల జాబితాలో అల్లూరి సీతారామరాజు జిల్లా 2.6 శాతం.. కర్నూలు జిల్లా 4.8 శాతం.. పార్వతీపురం మన్యం 5.4 శాతం.. సత్యసాయి జిల్లా 5.9 శాతం ఉన్నట్లుగా గుర్తించారు. క్యాన్సర్ తో బాధ పడుతున్న వారి సర్వే ఫలితాలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్నారు. మరికొద్ది వారాల్లోనే వెల్లడి కానున్నాయి.

## తెలంగాణాలో బీఆర్ఎస్ కోరుకుంటున్నది అదేనా ?




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణా అస్తిత్వమే సెంటిమెంట్. తెలంగాణా నినాదమే ఈ రోజుకు జనం గుండెల్లో బలంగా ఉంది. ఇపుడు తెలంగాణావాదులే పాలన చేస్తున్నారు. ఇబ్బందులు ఉండొచ్చు కానీ మా వాళ్ళు పాలిస్తున్నారు అన్న సంతృప్తి అయితే జనాలలో ఉంది. అలా తెలంగాణా వాదాన్ని రాజేసి బీఆర్ఎస్ పాతికేళ్ళ తన రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది.అందులో పదేళ్ళ పాటు అధికారాన్ని కూడా అనుభవించింది. ఇక 2000 నుంచి చూస్తే ఈ రోజు వరకూ బీఆర్ఎస్ అక్కడ ఉద్యమంలోనూ రాజకీయాల్లోనూ బలంగా ఉంది. బీఆర్ఎస్ ని పక్కన పెట్టి మాట్లాడేందుకు వీలు లేని పరిస్థితి ఉంది. ఈ రోజున బీఆర్ఎస్ ఓటమి పాలు కావచ్చు కానీ అది నివురు గప్పిన నిప్పులా లోపల వేడి అలాగే ఉంది.ఏ సందర్భంలోనైనా తెలంగాణా వాదాన్ని ప్రజ్వరిల్లచేసి దానితో మళ్ళీ అధికారం అందుకోవచ్చు అన్నదే బీఆర్ఎస్ ఆలోచన. ఇక తెలంగాణా రాజకీయ క్షేత్రంలో చూసుకుంటే ప్రధానంగా మూడు పార్టీలు బలంగా ఉన్నాయి. అధికార కాంగ్రెస్ విపక్ష బీఆర్ఎస్, అలాగే విపక్షంలో రెండవ ప్లేస్ లో ఉన్న బీజేపీ. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాషాయం పార్టీ రెండు సీట్లు గెలిచి సత్తా చాటింది.దాంతో బీజేపీలో ఎక్కడ లేని ధీమా కనిపిస్తోంది. ఈసారి తాము తప్పకుండా అధికారంలోకి వస్తామని అంటోంది. అయితే ఉత్తర తెలంగాణాలో బీజేపీకి బలం ఉంది. కానీ మొత్తం తెలంగాణా అంతటా లేదు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణాలో బీఆర్ఎస్ కి పట్టుంది. అలాగే కాంగ్రెస్ కి రూరల్ బెల్ట్ లో గట్టి పట్టు ఉంది. ఈ క్రమంలో బీజేపీ ఈ కూడా తన బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే బీజేపీ దీని కోసం ఎన్డీయే కూటమిని తెలంగాణాలోనూ కట్టాలని చూస్తోంది అని వార్తలు వస్తున్నాయి.

అంటే ఏపీలో మాదిరిగా టీడీపీ, జనసేనలను కలుపుకుని ముందుకు వెళ్ళాలని చూస్తోందని అంటున్నారు. అంటే ఈ మూడు పార్టీలూ కలిస్తే బలంగా నిలిచి తెలంగాణాలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ ని గద్దె దించవచ్చు అన్న ఆలోచన అన్న మాట. ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీయే కూటమి ఫార్ములా తెలంగాణాలోనూ వర్కౌట్ అవుతుందని కమలనాథులు నమ్ముతున్నారు.పైపెచ్చు చంద్రబాబు రాజకీయ వ్యూహాలు పవన్ కళ్యాణ్ గ్లామర్ కలసి ఎన్డీయే కూటమిని అక్కడ పవర్ లోకి తెస్తాయని లెక్క వేస్తోంది. ఇవన్నీ ఇలా ఉంటే ఈ పొత్తులు కుదిరి తెలంగాణాలో తెలుగుదేశంతో బీజేపీ చేతులు కలిపితే అది రాజకీయంగా కమలానికి ఎంతవరకూ ప్లస్ అవుతుంది అన్న చర్చ కూడా ఉంది.ఎందుకంటే 2018లో కాంగ్రెస్ టీడీపీ పొత్తు పెట్టుకున్నాయి. అయితే అప్పట్లో కేసీఆర్ ఆంధ్రా వాళ్ళ పెత్తనం అంటూ ఊరూ వాడా తిరిగి మరీ కాంగ్రెస్ అవకాశాల మీద చావు దెబ్బ కొట్టారు. ఆ విధంగా సెంటిమెంట్ పండి రెండోసారి బీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చింది. మరి ఇపుడు బీజేపీ టీడీపీ చేతులు కలిపితే కేసీఆర్ కానీ బీఆర్ఎస్ నేతలు కానీ చూస్తూ ఊరుకుంటారా అన్నదే చర్చగా ఉంది.ఇప్పటికే గోదావరి క్రిష్ణా నీళ్ళు దోచుకునిపోతున్నారు అని ప్రచారం చేస్తూ వచ్చిన వారు అక్కడ టీడీపీ బీజేపీ దోస్తీని జనంలో పెట్టి మరీ సెంటిమెంట్ ని బయటకు తీస్తారు అని అంటున్నారు. ఇక బీజేపీ కూటమి కట్టి అధికారం కోసం దూకుడు చేస్తే హిందూ ఓట్ల పోలరైజేషన్ సంగతేమో కానీ మైనారిటీ ఓట్లు పోలరైజ్ అవుతాయి. అవి కాంగ్రెస్ ని దించాలనుకుంటే మరో బలమైన పార్టీగా బీఆర్ఎస్ వైపు మళ్ళే చాన్స్ ఉంటుంది అని అంటున్నారు.అంటే బీజేపీ కనుక తెలంగాణాలో ఎన్డీయే స్థాపనకు నడుం బిగిస్తే మాత్రం గులాబీ పార్టీకి రాజకీయంగా ప్రాణం లేచివచ్చినట్లే అని అంటున్నారు. అయితే ఈ ప్రచారంలో ఎంత నిజం ఉందో తెలియదు. బీజేపీ సొంతంగా ఎదుగుతోంది. కొంత అనుకూల వాతావరణం ఉంది. ఈ నేపథ్యంలో టీడీపీతో దోస్తీకి తెర తీస్తుందా దానికి స్థానిక బీజేపీ నేతలు అంగీకరిస్తారా అన్నది కూడా చర్చగా ఉంది.

## సిక్కోలు, అమరావతికి ఎయిర్ పోర్టు చంద్రబాబు మాస్టర్ ప్లాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో ఎయిర్ కనెక్టవిటీ పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ పార్టీకే చెందిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహననాయుడు కేంద్ర విమానయానశాఖ మంత్రిగా ఉండటంతో తన ఆలోచనలకు కార్యరూపం తీసుకువస్తున్నారు. ఇప్పటికే భోగాపురంలో అంతర్జాతీయ విమానశ్రయ పనులు చేస్తుండగా, కుప్పం, ఓర్వకల్లులోనూ విమానశ్రయాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. వీటికి అదనంగా కొత్తగా శ్రీకాకుళం, రాజధాని అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల నిర్మాణాలకు సన్నాహాలు మొదలయ్యాయి. దీంతో ఎయిర్ కనెక్టవిటీపై రాష్ట్రంలో విస్తృత చర్చ జరుగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర రాజధాని అమరావతిని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. నవ నగరాల కాన్సెప్ట్ తో ఓ ప్రణాళిక ప్రకారం నూతన రాజధాని నగరాన్ని నిర్మించాలని అనుకుంటున్న ప్రభుత్వం కొత్త రాజధానికి అన్నిరకాల రవాణా మార్గాలు ఉండాలని భావిస్తోంది. అయితే రాజధానికి కాస్త దూరంలో ఉన్న గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయాన్నే రాజధానికి వాడుకోవాలని తొలుత భావించారు. అయితే ఈ విమానశ్రయం రాజధాని ప్రాంతానికి 30 కిలోమీటర్లు దూరం ఉండటంతో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీంతో రాజధాని ప్రాంతంలోనే కొత్తగా గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పించారు. అదేవిధంగా రాష్ట్రానికి ఓ మూలన ఉండే శ్రీకాకుళం జిల్లాలోనూ ఎయిర్ పోర్టు నిర్మిస్తే తీర ప్రాంత అభివృద్ధితోపాటు టూరిజం రంగం పుంజుకుంటుందని ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. ముఖ్యంగా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, పక్కనే ఒడిశా రాష్ట్ర వాసులకు ఈ ఎయిర్ పోర్టు ఉపయోగపడుతుందని సర్కారు ఆలోచిస్తోంది.దీంతో శ్రీకాకుళం, అమరావతిల్లో గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ రెండు చోట్ల విమానాశ్రయాలు నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించేందుకు సాంకేతిక, ఆర్థికపరమైన లోటుపాట్లు తెలుసుకోవాలని భావించింది. ఇందుకోసం నివేదిక తయారు చేసేందుకు అవసరమైన కన్సల్టెంట్ల నియామకానికి టెండర్లు ఆహ్వానించింది. ఈ నెల 21లోగా ఆన్ లైన్ లో టెండర్లు దాఖలు చేయాలని రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఓ ప్రకటన జారీ చేసింది. ఈ నెల 24 టెక్నికల్ బిడ్స్, 27న ఫైనాన్సియల్ బిడ్స్ తెరవనున్నారు. అమరావతి అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు ఏ ప్రాంతం అవసరమో కన్సల్టెన్సీ సంస్థే సూచించాలని నిబంధనల్లో స్పష్టం చేసింది.శ్రీకాకుళం జిల్లాలో నిర్మించనున్న విమానాశ్రయాన్ని శ్రీకాకుళం నగరానికి 70 కిలోమీటర్ల దూరంలోని ఈశాన్య దిశలో సముద్ర తీరానికి సమీపంలో నిర్మించనున్నట్లు చెబుతున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి, పక్కనే ఉన్న పలాస నియోజకవర్గాల మధ్య విమానశ్రయం నిర్మాణానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు చెబుతున్నారు. టెక్కలి గ్రానైట్ వ్యాపారానికి, పలాస జీడిపప్పు వ్యాపారానికి ప్రసిద్ధి. అంతేకాకుండా ఈ రెండు నియోజకవర్గాలతోపాటు ఆ పక్కనే ఉండే ఇచ్ఛాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సముద్ర ఉత్పత్తులు లభ్యమవుతాయి. దీంతో ఆ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మిస్తే కలిగే లాభనష్టాలపై నివేదిక ఇవ్వాలని కన్సల్టెన్సీ సంస్థలను ప్రభుత్వం కోరుతోంది. భవిష్యత్తు అవసరాలను గుర్తించి 35 ఏళ్లకు సరిపడా రన్ వేల నిర్మించేలా మాస్టర్ ప్లాన్ ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఎయిర్ క్రాఫ్ట్ పార్కింగు స్టాండులు ఎన్ని ఉండాలి? ప్యాసింజర్, కార్గో టెర్మినళ్లు ఎలా ఉండాలి? అనే అంశాలపైనా నివేదిక ఇవ్వాలని కోరింది. విమానాశ్రయాలకు ఎంత భూమి అవసరం, ఇతర మార్గాల్లో ఆదాయం వచ్చేందుకు ఎంత భూమి అవసరం? తదితర సమస్త సమాచారం కన్సల్టెన్సీలు సూచించాల్సివుంటుంది.

## మోడీ వారసుడిని కాను....అక్కడికే పోవాల్సిందే !




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆయన అనూహ్యంగా దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తరప్రదేశ్ కి సీఎం అయ్యారు. ఇక ఒకసారి కాదు రెండుసార్లు పార్టీని గెలిపించారు. పాలనలో తనదైన శైలిని తీసుకుని వచ్చారు. బుల్డోజర్ తో అవినీతిని పెకిలించే సీఎం గా పేరు పడ్డారు. గ్యాంగ్ స్టర్స్ కన్నెర్ర అయ్యారు. లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీలేని ధోరణితో దూకుడుగా వెళ్ళారు.బీసీలు ఇతర బడుగులు అధికంగా ఉన్న చోట మైనారిటీల రాజకీయ పలుకుబడి బలంగా ఉన్న చోట ఒక అగ్ర వర్ణ సీఎం అందునా హిందూత్వ భావజాలం కలిగిన బీజేపీ నుంచి వచ్చి ఏకంగా పదేళ్ళ పాటు సీఎం గా చేయడం అంటే మాటలు కాదు. పైగా ఆయనకు మంత్రిగా కూడా అనుభవం లేదు. సీఎం కాకముందు ఎంపీగా పనిచేశారు అంతే.ఆయనే యోగీ ఆదిత్యనాథ్. రీసెంట్ గా ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళ నిర్వహించి మరీ అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన ఆధ్యాత్మిక జాతరను సక్సెస్ ఫుల్ గా నిర్వహించడం ఆయనకే చెల్లింది. ఏకంగా 70 కోట్ల మంది పుణ్య స్నానాలు ఆచరించారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని పెద్దగా వివాదాలు లేకుండా నిర్వహించిన యోగీ ఆదిత్యనాథ్ దేశంలో కీలక నేతగా ఉన్నారు.మరీ ముఖ్యంగా బీజేపీలో ఆయన ప్లేస్ ఏది అంటే ప్రధాని నరేంద్ర మోడీ తర్వాత అని చెబుతారు. నరేంద్ర మోడీ కనుక తప్పుకుంటే బీజేపీలో హిందూత్వ భావజాలంతో మోడీ కంటే ఎక్కువ రెట్లు పార్టీని ముందుకు తీసుకునిపోయే సత్తా యోగీకే ఉందని అంతా నమ్ముతారు.ఇదిలా ఉంటే యోగీ ఆదిత్యనాథ్ తాజాగా ఇండియా టుడే కాంక్లేవ్ లో పాల్గొన్నారు. ఆయన మీద అనేక ప్రశ్నలను యాంకర్ సంధించినపుడు కూల్ గానే జవాబు చెప్పారు. రాజకీయంగా కీలకమైన ప్రశ్నలు వేసినపుడు తడబాటు పడకుండానే ఆయన జవాబు చెప్పడం విశేషం.ఇంతకీ ఆయనను అడిగిన క్లిష్ట ప్రశ్న ఏంటి అంటే మోడీ వారసుడు మీరే కదా అని. దానిని ఆదిత్యనాథ్ జవాబు చూస్తే సంచలనంగానే ఉంది. తాను ఎవరికీ వారసుడిని కాదు అని ఆయన చెప్పేశారు. అంతే కాదు తాను గోరఖ్ పూర్ మఠం నుంచి వచ్చాను మళ్ళీ తాను అక్కడికే పోతాను అని తేల్చేశారు.అంటే తాను అనుకున్న ప్రజా సేవ చేసిన తరువాత తిరిగి ఆధ్యాత్మికత వైపే మళ్ళాలన్నదే యోగీ ఆదిత్యనాథ్ ఆలోచనగా ఉంది అని అంటున్నారు. దాదాపుగా యాభై ఏళ్ళకు చేరువ అయిన ఈ యూపీ సీఎం కి రాజకీయాల పట్ల కంటే సమాజ సేవ పట్ల ఆసక్తి ఉంది. అంతే కాదు సనాతన ధర్మం మీద అనురక్తి ఉంది. ఆయన వీర హిందూత్వ గా గుర్తింపు పొందారు. ఆయన సీఎంగా ఉండబట్టే బీజేపీకి యూపీలో పలుకుబడి బాగానే ఉంది. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సీట్లు తగ్గినా బీజేపీకి పట్టుందని ఉప ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.ఒక చేత్తే ఎస్పీని మరో చేత్తో బీఎస్పీని నిలువరిస్తూ బీజేపీని బలోపేతం చేస్తున్న యోగీ ఎప్పటికైనా ఈ దేశానికి ప్రధాని అవుతారని కాషాయం పార్టీలో అత్యధికుల మాట. ఇక ఆరెస్సెస్ మద్దతు కూడా ఆయనకు ఉంది. ఈ దేశ ప్రధానులు అంతా యూపీ నుంచే ఎక్కువగా వచ్చారు. ఆ విధంగా చూసినా అత్యధిక ఎంపీ సీట్లు ఉన్న యూపీ నుంచి యోగీ సీఎం కావడం అంటే అది కష్టమేమీ కాదు.పైగా బీజేపీలో ఇమేజ్ ఉన్న నాయకుడు జనాకర్షణ కలిగిన నేతగా యోగీ ఉన్నారు. ఆజన్మ బ్రహ్మచారి అయిన ఆయన నిస్వార్ధంగా ప్రజా సేవలో ఉన్నారు. కుటుంబం బంధాలు లేవు, అవినీతి లేదు, ఈ దేశంలోని ప్రజలకు ఇవే కావాల్సింది. బీజేపీ చేతిలో ఉన్న తురుపు ముక్క యోగీ ఆదిత్యనాథ్ అని అంటారు. అయితే ఆయన మాత్రం నేను మోడీకి వారసుడిని కాదు, ప్రధానిగా పోటీలో లేను అంటున్నారు.కానీ రాజకీయాల్లో అనుకోనివే జరుగుతాయి. ఆ విధంగా ఆలోచిస్తే మాత్రం యోగీ ఏ విధంగా యూపీ సీఎం అయ్యారో అదే విధంగా ఆయన ఈ దేశానికి ఏదో నాటికి ప్రధాని అవుతారని అంటున్నారు. ఇక ఆయన కూడా సుదీర్ఘ కాలం మోడీ మాదిరిగానే ప్రధాని పీఠం మీద ఉంటారని చెబుతున్నారు. ఎందుకంటే రాజకీయంగా చూస్తే ఆయన చాలా చిన్న వయసులో ఉన్నారు కాబట్టి.ఇక జాతీయ స్థాయిలో బీజేపీలో చూసుకుంటే మోడీకి వారసుడిగా అమిత్ షా ఉంటారని అంటున్నారు. ఆయనే నంబర్ టూ గా ప్రభుత్వంలో పార్టీలో ఉన్నారు. అయితే యోగీ అవకాశాలను కొట్టిపారేయలేరు అని అంటున్నారు. ఇలాంటి చర్చల మధ్యనే యోగీ మాట్లాడిన మాటలు సంచలనం రేపుతున్నాయి.

# ఎముకలు బలంగా ఉండాలంటే.. వీటిని తీసుకోవాలి!



వయసు మీద పడుతున్న కొద్దీ ఎముకలు సహజంగా బలహీనపడుతుంటాయి. దీంతో ఫ్రాక్చర్లు, ఆస్టియో పోరోసిస్, ఇతర సమస్యల బారిన పడే రిస్క్ పెరుగుతుంది. కానీ, వయసు పెరుగుతున్నా, వృద్ధాప్యంలోకి అడుగు పెట్టినా ఎముకలు దృఢంగా ఉండాలంటే అందుకు కొన్ని చర్యలు తీసుకోవాలి.

**క్యాల్షియం**

ఎముకలకు తగినంత క్యాల్షియం అందేలా చూసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం తగినంత ఉండే పదార్థాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పాలు, పెరుగు, చీజ్, క్యాబేజీ, బ్రొకోలీ, నట్స్, సీడ్స్ తీసుకోవాలి. 50 ఏళ్లు దాటిన వారు రోజు మొత్తం మీద 1000 నుంచి 2000 మిల్లీ గ్రాముల క్యాల్షియం అందేలా చూసుకోవాలి. అది సాధ్యం కాకపోతే వైద్యుల సూచనతో క్యాల్షియం సప్లిమెంట్ తీసుకోవచ్చు.

**విటమిన్ డీ**

క్యాల్షియం మన ఎముకలకు సరిగ్గా పట్టాలంటే అందుకు విటమిన్ డీ లోటు ఉండకూడదు. సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో సూర్యరశ్మి పడేలా చూసుకుంటే మన శరీరంలో విటమిన్ డీ తయారవుతుంది. చేపలు, గుడ్డు పచ్చసొన, డైరీ ఉత్పత్తుల్లోనూ విటమిన్ డీ ఉంటుంది.

**వ్యాయామాలు**

రోజువారీగా శారీరక వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. అప్పుడే ఎముకలు బలంగా ఉంటాయి. నడక, జాగింగ్, డ్యాన్స్, బరువులు ఎత్తడం వంటి వన్నీ ఎముకల సామర్థ్యాన్ని పెంచుతాయి. రన్నింగ్, బ్రిస్క్ వాక్ కూడా చేసుకోవచ్చు.

**వీటికి దూరం**

పొగతాగే అలవాటు, మద్యపాన సేవనం కూడా ఎముకల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగతాగడం ఎముకల సాంద్రతను తగ్గిస్తుంది. మన శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని మద్యపానం దెబ్బతీస్తుంది.

**పరీక్షలు**

ఎముకల సాంద్రత ఏ మేరకు ఉందో చెప్పే బోన్ డెన్సిటీ టెస్టింగ్ చేయించుకోవాల్సి రావచ్చు. ఎక్స్ రే, స్కాన్ కూడా తీసుకోవాల్సి ఉంటుంది. దీని ద్వారా నష్టం జరగకముందే నివారణ చర్యలు తీసుకోవచ్చు.

# ఈ అలవాట్లు ఉంటే.. మీకు కచ్చితంగా షుగర్ వస్తుంది



ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. ఈ ఆధునికి యుగంలో మన ఆహారపు అలవాట్లు మనకు చాలా రోగాలను తెచ్చిపెడుతున్నాయి. అందులో ఎక్కువ మందికి దయాబెటిస్? సమస్య. చాలా మంది దయాబెటిస్ సమస్యతో బాధ పడుతున్నారు. అటువంటి వాళ్ల ఆహారం విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటే మంచిది. ఎంత జాగ్రత్తగా ఉంటే ఆరోగ్యం అంత బాగుంటుంది. నిజంగా మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యం మరియు శ్రేయస్సులో ఆహారపు అలవాట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి ఒక్కరి ఆహార అవసరాలు మరియు ప్రాధాన్యతలు భిన్నంగా ఉంటాయి ..మధుమేహం అదుపులో ఉండాలంటే పాటించవలసిన ఆహార నియమాలను ఇప్పుడు చూద్దాం. . .

**అధిక చక్కెర ఎంత హాని తెలుసా**

చక్కెర అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు వంటి ప్రయోజనకరమైన ఆహారాల వినియోగం తగ్గిపోతుంది. ఇవన్నీ శరీరానికి అవసరమైన కీలకమైన ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, ఇతర ముఖ్యమైన పోషకాలకు ముఖ్యమైన మూలాలు. అధిక చక్కెర వినియోగం టైప్ 2 మధుమేహం పెరుగుతుంది.

**ప్రాసెస్ చేయబడిన కార్బోహైడ్రేట్లు**

కార్బొహైడ్రేడ్లు శక్తిని ఇస్తాయి. వీటిని తక్కువ నీటితో జీర్ణం చేసుకోవచ్చు. తెల్ల రొట్టె, తెల్ల బియ్యం పాస్తా శుద్ధి చేసిన ధాన్యాలు సులభంగా జీర్ణమవుతాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతాయి.

**ఫైబర్ లేకపోవడం**

ఫైబర్ లేకపోవడం వల్ల, శరీరంలో అనేక రకాల సమస్యలు పెరుగుతాయి. ఎందుకంటే ఫైబర్ తగినంత మొత్తంలో తీసుకోకపోతే, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలతో పాటు దయాబెటిక్ కూడా పెరుగుతుంది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు , చిక్కుడులో ఫైబర్ అధికంగా ఉంటుంది. డైటరీ ఫైబర్ లేని ఆహారం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థిరంగా ఉండదు, దీని వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది . రక్తంలో చక్కెర స్థాయిలు ఫైబర్ ద్వారా బాగా నియంత్రించబడతాయి.

**అనారోగ్య కొవ్వులు**

కొవ్వు ఉన్న పదార్థాలు తీసుకోవడం వల్ల టైప్ 2 దయాబెటిస్ వృద్ధి చెందుతుంది. ప్రాసెస్ చేయబడిన , వేయించిన ఆహార పదార్థాలతో పాటు పాల ఉత్పత్తులలో అధిక కొవ్వు ఉంటుంది. వీటిని తీసుకోవం వల్ల ఊబకాయం పెరిగి.. ఇన్సులిన్ తగ్గుతుంది.

**అతిగా తినడం**

క్రమం తప్పకుండా అధికంగా తినడం వల్ల బరువు పెరుగుట మరియు ఊబకాయం ఏర్పడుతుంది., ఇది టైప్ 2 దయాబెటిస్‌కు ముఖ్యమైన ప్రమాద కారకాలు.

**భోజనం వేళలు పాటించకపోవడం**

భోజన వేళలు కూడా పాటించాలి. ఆహారపు అలవాట్లు మారితే రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీస్తుంది.

మీరు ఆకలితో అలమటిస్తున్న సందర్భంలో మానసిక కల్లోలం మరియు చికాకు కలిగించే వైఖరి చాలా సాధారణం. మీ శరీరంలో బ్లడ్ షుగర్ స్థాయి తక్కువగా ఉండటం వల్ల, మీరు త్వరగా చికాకు పడతారు. మీరు దీన్ని అలవాటు చేసుకుంటే లక్షణాలు తీవ్రమవుతాయి. మీరు మరింత ఒత్తిడికి గురవుతారు మరియు నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులను ఎదుర్కొంటారు

**ఫాస్ట్ ఫుడ్స్**

ఫాస్ట్ ఫుడ్స్ తరచుగా తీసుకోవడం వల్ల బరువు పెరగడంతో పాటు , ఇన్సులిన్ తగ్గిపోతుంది. దీని వలన మధుమేహం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది, వీటిలో అనారోగ్యకరమైన కొవ్వులు, చక్కెరలు, సోడియం అధికంగా ఉంటాయి.

అధిక రక్తపోటుతో అధిక ముప్పు

పొగతాగడం, మద్యపానం అలవాట్లతోనూ నష్టమే

చురుకైన జీవనశైలితో సానుకూల ఫలితాలు



# గుండెకు ఇవి పెద్ద శత్రువులు!

కరోనరీ హార్ట్ డిసీజ్ అనేది గుండె పోటుకు ఎక్కువగా కారణమవుతుంది. నిజానికి గుండె జబ్బులకు కారణం అయ్యే వాటి నియంత్రణ మన చేతుల్లోనే ఉంటుంది. చాలా మంది దీనిపై శ్రద్ధ లేక గుండె జబ్బులు పెరిగిపోయేలా చేసుకుంటారు. ఎక్కువ మందిలో గుండె జబ్బులకు కారణమవుతున్న ఐదు రిస్క్ అంశాలను పరిశీలించినట్టయితే..

**అధిక రక్తపోటు**

గుండె జబ్బులకు అధిక రక్తపోటు అతిపెద్ద ముప్పు కాగలదు. హార్ట్ ఎటాక్ బాధితులకు చికిత్స చేసే వైద్యులు చెప్పేది ఇదే. ధమనుల ద్వారా రక్తం ప్రవహించే సమయంలో పడే ఒత్తిడే రక్తపోటు. అధిక రక్తపోటు ఉంటే అది గుండె పైనే కాదు, మూత్రపిండాలు, మెదడు, ఇతర అవయాలపైనా చూపుతుంది. వైద్యులు సూచించిన ఔషధాలు తీసుకుంటూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా రక్తపోటును అదుపులో పెట్టుకోవచ్చు.

**ఆహారం**

అనారోగ్యానికి దారితీసే ఆహారానికి దూరంగా ఉండాలి. అధిక చక్కెరలు, సోడియం కొలెస్ట్రాల్ ను పెంచుతాయి. ధమనుల గోడల్లో కొలెస్ట్రాల్ చేరిపోతుంది. రక్తనాళాల గోడలు కుచించుకుపోతాయి. దీంతో రక్త ప్రవాహం సాఫీగా సాగదు. ఫలితంగా హార్ట్ ఎటాక్ రిస్క్ పెరుగుతుంది.

**మద్యపానం**

రోజులో మూడు కంటే ఎక్కువ డ్రింక్ లు (ఆల్కహాల్/5 శాతం ఆల్కహాల్) తాగడం వల్ల కూడా హాని జరుగుతుంది. రక్తపోటు పెరుగుతుంది. దీనివల్ల గుండెపై ముప్పు పెరిగిపోతుంది. గుండె కండరాలపై ఒత్తిడి పడి గుండె జబ్బులకు కారణమవుతుంది.

**చలనం లేని జీవనం**

జీవనశైలి నిశ్చలంగా ఉండకూడదు. చురుగ్గా ఉండాలి. ఎలాంటి అనారోగ్యం లేకపోయినా సరే, శారీరక వ్యాయామం లోపించడం వల్ల గుండె జబ్బులకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం, చెడు కొలెస్ట్రాల్ సమస్యలు పలకరిస్తాయి.

**పొగతాగడం**

గుండెకు పొగతాడం కూడా ముప్పు తెచ్చి పెడుతుంది. సిగరెట్ లోని రసాయనాలు రక్తం మందమయ్యేలా చేస్తాయి. దీంతో క్లాట్స్ ఏర్పడతాయి. దీనివల్ల రక్త సరఫరా తగ్గుతుంది. దీంతో గుండె జబ్బుల రిస్క్ పెరిగిపోతుంది.

## పంచె కట్టులో తలా.. ఆట మొదలెట్టేశాడు..

# ఐపీఎల్ టీమ్ ఫుల్ ఖుష్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఎన్నో జట్లు ఉండొచ్చు.. కానీ, ఆ ఫ్రాంచైజీకి ఉన్న ఫాలోయింగే వేరు.. సొంత రాష్ట్రం అభిమానులే కాదు.. ఇతర ప్రాంతాల వారూ జట్టంటే అమితమైన ప్రేమ చూపిస్తారు.. ఆ జట్టు ఎక్కడ ఆడితే అక్కడ స్టేడియాన్ని పసుపుమయం చేసేస్తారు.. ఇక ఆ జట్టు కూడా అంతే.. అభిమానుల ఆశలను ఏమాత్రం వమ్ము చేయదు.. ఇప్పటికే ఐదుసార్లు టైటిల్ కొట్టింది.. 18వ ఎడిషన్ లో టైటిల్ సాధించే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. పైన చెప్పుకొన్నదంతా ఏ జట్టు గురించో అందరూ ఊహించే ఉంటారు. ఐపీఎల్ లో మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) గురించి. ఈ ఫ్రాంచైజీకి ఇంత ఆదరణ రావడానికి ప్రధాన కారణం భారత క్రికెట్ దిగ్గజం, టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ. 2008లో మొదలైన ఐపీఎల్ లో ప్రస్తుతం కొనసాగుతూ తొలి నుంచి ఒకటే ఫ్రాంచైజీకి ఆడినది ఇద్దరే ఇద్దరు. ఒకరు ధోనీ కాగా రెండో ఆటగాడు విరాట్ కోహ్లి. కాగా, ధోనీ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగి ఇప్పటికే ఆరేళ్లు అవుతోంది. గత సీజన్ తోనే ఐపీఎల్ కూ వీడ్కోలు చెబుతాడని భావించారు. అయితే, అప్పటికి నిర్ణయం ప్రకటించలేదు. ఈ ఏడాది మాత్రం లీగ్ ముగిసే సరికి ధోనీ రిటైర్ కావడం ఖాయం అంటున్నారు. ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ కోసం పదిరోజుల కిందటే చెన్నై చేరుకున్న ధోనీ తాజాగా తన ప్రాక్టీస్ మొదలుపెట్టేశాడు. ఈ మేరకు తలా (నాయకుడు) జట్టుతో చేరాడని సీఎస్కే మేనేజ్ మెంట్ ప్రకటించింది. ఈ మేరకు తమిళ సంప్రదాయ పంచెకట్టుతో ఉన్న ధోనీ ఫొటోను షేర్ చేసింది. దీంతో సీఎస్కే అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. వాస్తవానికి ధోనీ రెండేళ్ల కిందటే సీఎస్కే కెప్టెన్సీ వదిలేశాడు. బ్యాట్స్ మన్ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీ చేస్తున్నాడు. కానీ, ఇప్పటికీ చెన్నైకి అనధికారిక కెప్టెన్ ధోనీనే. అదీ అతడి పాపులారిటీ.

# పవన్ కళ్యాణ్ ను మేం సీఎం చేసి తీరుతాం: అంబటి రాయుడు



ప్రముఖ మాజీ క్రికెటర్ అంబటి రాయుడు క్రికెట్ ను వదిలేసిన తర్వాత రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. వైఎస్ జగన్ అధికారంలో ఉండగా ఆయన్ను కలిసి వైసీపీలో చేరారు. అక్కడ ఏ పదవి లభించకపోవడంతో అనంతరం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం జనసేన కోసమే ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రాయుడు చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి.

ఏపీ అసెంబ్లీ ఎన్నికల తర్వాత కొన్ని నెలలు మౌనంగా ఉన్న రాయుడు, మళ్లీ తన రాజకీయ వ్యాఖ్యలతో ఇప్పుడు కలకలం రేపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రాయుడు హాట్ కామెంట్స్ చేశాడు.

రాయుడు మాట్లాడుతూ.. ఏ రాజకీయ పరిస్థితులైనా పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయడానికి తాను ప్రయత్నిస్తానని రాయుడు అన్నారు. "నా ప్రకారం పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలి. దీని కోసం పూర్తి కృషి మేము చేస్తాం. పవన్ సీఎం అవుతారు. ఆయనకు ఇష్టం ఉన్నా లేకపోయినా అవుతారు. మేము దగ్గర ఉండి చేస్తాం. దగ్గరుండి చేపిస్తాం. నేను కూడా కృషి చేస్తాను. అదేంటి అంటే అదొక సిద్ధాంతం. ఎందుకు కాకూడదు" అని ఓ పోడ్‌కాస్టర్‌తో సంభాషణలో రాయుడు సంచలన కామెంట్స్ చేశారు.

అయితే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాత్రం.. ఆంధ్రప్రదేశ్‌కు అనుభవం గల సీనియర్ నేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అవసరమని.. ఆయనే వచ్చే పదేళ్లు సీఎంగా కొనసాగుతారని పలుమార్లు చెప్తూనే ఉన్నారు. చంద్రబాబు ప్రాముఖ్యత కొనసాగినంత కాలం ఆయనే సీఎం అభ్యర్థి అని పవన్ స్పష్టంగా తెలిపారు.అయితే పవన్ కళ్యాణ్ సీఎం కావాలని కోరుకునే అనేక మంది మద్దతుదారులు ఉండటం సహజమే. రాయుడు తాజా వ్యాఖ్యలు కూడా అదే కోవలోనే ఉన్నాయని అర్థం చేసుకోవచ్చు. మరి పవన్ ఫ్యాన్స్, జనసైనికులు కూడా కొద్దిరోజులుగా ఇదే కోరుకుంటున్నారు. ఈ వ్యాఖ్యలు ఎంత వరకూ జనసేనలో ప్రభావం చూపిస్తాయన్నది వేచిచూడాలి.

# ఎంత సేపు పనిచేయాలి.. సౌమ్య స్వామినాథన్ ఆసక్తికర వ్యాఖ్యలు



దేశంలో పనిగంటలపై చర్చ తీవ్రమవుతోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడాలంటే ఎక్కువసేపు పని చేయాల్సి వస్తుందని కొందరు భావిస్తుంటే, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిమిత గంటల పని చేయడం ఉత్తమమని మరికొందరు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ మాజీ ప్రధాన శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**అధిక పని గంటలు.. శరీరంపై ప్రభావం**

స్వామినాథన్ మాట్లాడుతూ 'ఎక్కువసేపు పని చేయడం వల్ల సామర్థ్యం తగ్గుతుందని, అలసిపోయినప్పుడు శరీరం చెప్పినట్లు వినాలని' సూచించారు. కొంతకాలం పాటు అధికంగా పని చేయడం సాధ్యమేనని, అయితే దీర్ఘకాలం పాటు అలాంటి పని తీరు కొనసాగించడం శ్రేయస్కరమికాదని పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో వైద్య, ఆరోగ్య రంగాల్లోని వారు రెండేళ్ల పాటు తీవ్ర ఒత్తిడిలో పనిచేశారని, దీని ప్రభావంగా కొందరు వృత్తులనే విడిచిపెట్టాల్సి వచ్చిందని వివరించారు.

**ఉత్పాదకతకు విరామం అవసరం**

ఉత్పాదకతను మెరుగుపరచాలంటే కేవలం గంటల కొద్దీ పనిచేయడం కంటే, మానసిక విశ్రాంతిని కూడా ప్రాధాన్యత ఇవ్వాలని స్వామినాథన్ సూచించారు. "మీరు టేబుల్ వద్ద 12 గంటలు కూర్చుంటే సరిపోదు. ఎనిమిది గంటల తర్వాత మీ పనితీరు ఎలా ఉందో విశ్లేషించుకోవాలి. గంటల సంఖ్యకంటే పని నాణ్యత ప్రధానంగా ఉండాలి" అని ఆమె అభిప్రాయపడ్డారు. అదనంగా, మానవ శరీరానికి నిద్ర అత్యవసరమని, మంచి నిద్ర తీసుకోకపోతే ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించారు.

**భారత కార్మికులపై వివిధ అభిప్రాయాలు**

భారత యువత వారానికి 70 గంటలు పని చేయాలని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి చేసిన వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. కొందరు దీనిని సమర్థిస్తుండగా, మరికొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇటీవల ఎల్ అండ్ టి ఛైర్మన్ ఎస్.ఎన్. సుబ్రహ్మణ్యన్ ఈ వ్యాఖ్యలకు మరింత ఊతమిస్తూ, వారానికి 90 గంటలు పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పిన విషయం మరోసారి చర్చకు దారి తీసింది.

**సమతుల్యమైన విధానం అవసరం**

పని గంటలు పెంచితేనే ఉత్పాదకత పెరుగుతుందని అనుకోవడం సరైన దృక్కోణం కాదని, దాని స్థానంలో సమతుల్యమైన పని-జీవిత సమతుల్యతపై దృష్టి సారించాలని నిపుణులు సూచిస్తున్నారు. దేశ అభివృద్ధికి, వ్యక్తిగత ఆరోగ్యానికి హానికరం కాకుండా సమతుల్య విధానాన్ని అవలంభించడం అవసరం. పునరాలోచన అవసరమైన ఈ సమస్యపై సమాజంలోని అన్ని వర్గాలు చర్చించి సమతుల్య నిర్ణయాన్ని తీసుకోవడం సమాజ హితానికి తోడ్పడుతుంది.

# సమిష్టిగా రాణించిన భారత బౌలర్లు.. న్యూజిలాండ్ డీసెంట్ టోటల్



**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్ వేదికగా న్యూజిలాండ్ తో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో న్యూజిలాండ్ పర్వాలేదనిపించింది. భారత స్పిన్నర్లు చెలరేగినా డారిల్ మిచెల్, బ్రేస్ వెల్ అద్భుతంగా రాణించడంతో న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 251 పరుగుల మోస్తరు స్కోర్ చేసింది. మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ 101 బంతుల్లో 63 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. బ్రేస్ వెల్ 51 పరుగులు చేసి చివర్లో మెరుపులు మెరిపించాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తలో రెండు వికెట్లు తీసుకున్నారు. జడేజా, షమీలకు ఒక వికెట్ దక్కింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న న్యూజిలాండ్ కు ఓపెనర్లు విల్ యంగ్, రచీన్ రవీంద్ర తొలి వికెట్ కు 57 పరుగులు జోడించి సూపర్ స్టార్ట్ ఇచ్చారు. ఈ టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న వరుణ్ చక్రవర్తి విల్ యంగ్ (15) ను ఔట్ చేసి భారత్ కు బ్రేక్ ఇచ్చాడు. ఇక్కడ నుంచి కివీస్ ఇన్నింగ్స్ పూర్తిగా డౌన్ అయిపోయింది. కుల్దీప్ యాదవ్ స్వల్ప వ్యవధిలో రచీన్ రవీంద్ర, విలియంసన్ లను ఔట్ చేసి న్యూజిలాండ్ కష్టాల్లో పడేశాడు. అద్భుత బంతితో ఊపు మీదున్న రచీన్ రవీంద్ర(37)ను బౌల్డ్ చేసి బిగ్ రిలీఫ్ ఇచ్చాడు. ఇదే ఊపులో స్టార్ బ్యాటర్ విలియంసన్ వికెట్ తీసి కివీస్ ను చావు దెబ్బ కొట్టాడు. విలియంసన్ వికెట్ తో న్యూజిలాండ్ పూర్తిగా ఆత్మ రక్షణలోకి వెళ్ళిపోయింది. లాతమ్, మిచెల్ వికెట్ కు ప్రాధాన్యత ఇవ్వడంతో పరుగులు రావడం కష్టంగా మారింది. క్రీజ్ లో ఉన్నంత సేపు పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన లాతమ్ 18 పరుగులు చేసి జడేజా బౌలింగ్ లో పెవిలియన్ చేరాడు. ఈ దశలో మిచెల్ కు జత కలిసిన ఫిలిప్స్ భారత బౌలర్లను సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ను ముందుకు నడిపించారు. అయితే వరుణ్ చక్రవర్తి 34 పరుగులు చేసిన ఫిలిప్స్ ను ఒక చక్కటి బంతికి పెవిలియన్ కు చేర్చాడు. దీంతో న్యూజిలాండ్ ఐదో వికెట్ ను కోల్పోయింది. ఒక ఎండ్ లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్ లో మిచెల్ ఓపిగ్గా ఆడుతూ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మిచెల్ ఔటైన తర్వాత బ్రేస్ వెల్ చివర్లో కొన్ని మెరుపులు మెరిపించాడు. 40 బంతుల్లోనే 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 53 పరుగులు చేసి కివీస్ కు డీసెంట్ టోటల్ అందించాడు.

# ఫైనల్ మ్యాచ్‌కు నో ఛాన్స్.. కన్నీళ్లు పెట్టుకున్న కివీస్ ఫాస్ట్ బౌలర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ గ్రాండ్ గా ప్రారంభమైంది. దుబాయ్ వేదికగా భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకుంది. పిచ్ మొదట బ్యాటింగ్ కు అనుకూలిస్తుందని కివీస్ కెప్టెన్ సాంట్నర్ చెప్పాడు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ ఒక మార్పుతో బరిలోకి దిగింది. గాయం కారణంగా మ్యాట్ హెన్రీ ఫైనల్ కు మ్యాచ్ కు దూరమయ్యాడు. ఫైనల్ సమయానికి పూర్తి ఫిట్ నెస్ సాధిస్తాడనుకున్నా అది సాధ్యపడలేదు. దీంతో హెన్రీ స్థానంలో నాథన్ స్మిత్ తుది జట్టులోకి వచ్చాడు. ఫైనల్ లో ఆడలేకపోయినందుకు హెన్రీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. మ్యాచ్ కు ముందు కన్నీళ్లు పెట్టుకున్నాడు. న్యూజిలాండ్ హెడ్ కోచ్ అతన్ని ఓదారుస్తున్నారు. ఈ ఎమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ లో మాట్ హెన్రీ నాలుగు మ్యాచ్‌ల్లో 16.70 యావరేజ్ తో 10 వికెట్లు పడగొట్టి టోర్నీ టాప్ వికెట్ టేకర్ గా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా భారత్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ పేసర్ మ్యాట్ హెన్రీ 5 వికెట్లతో సత్తా చాటాడు. ఫైనల్లో భారత్ పై అద్భుత రికార్డ్ ఉన్న హెన్రీ లేకపోవడం న్యూజిలాండ్ మైనస్ గా మారింది. లాహోర్ వేదికగా బుధవారం(మార్చి 5) సౌతాఫ్రికాతో జరిగిన సెమీ ఫైనల్లో హెన్రీ గాయపడ్డాడు. హెన్రిచ్ క్లాసెన్‌ను క్యాచ్ పట్టడానికి డైవ్ చేసిన ఈ కివీస్ పేసర్ భుజానికి గాయమైంది. కాసేపు గ్రౌండ్ లో ఇబ్బందిపడ్డారు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ప్రస్తుతం న్యూజిలాండ్ 25 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 83 పరుగులు చేసింది. క్రీజ్ లో డారిల్ మిచెల్ (25), గ్లెన్ ఫిలిప్స్ (3) ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీసుకున్నాడు. వరుణ్ చక్రవర్తి, జడేజాలకు తలో వికెట్ లభించింది.

# కోహ్లీ ఖాతాలో మరో రికార్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** దుబాయ్‌లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌తో భారత్ తలపడుతున్న సమయంలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నాడు. ఇది కోహ్లీ ఆడుతున్న వరుసగా మూడవ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్. అంతేకాకుండా 550 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన రెండవ భారత ఆటగాడిగా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ (664 మ్యాచ్‌లు) మాత్రమే అతని కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడాడు.

2013లో రిటైర్ అయిన సచిన్ టెండూల్కర్ 200 టెస్టులు, 463 వన్డేలు, ఒక టీ20 ఆడాడు. కోహ్లీ ఇప్పటివరకు 123 టెస్టులు, 302 వన్డేలు, 125 టీ20లలో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫైనల్‌కు ముందు నాలుగు మ్యాచ్‌లలో ఒక సెంచరీతో సహా 217 పరుగులు చేశాడు. వన్డేల్లో కోహ్లీ ఇప్పటివరకు 58.11 సగటుతో 14,180 పరుగులు చేశాడు. అంతేకాకుండా 51 సెంచరీలు సాధించి తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నాడు. ఐసీసీ రివ్యూలో రవిశాస్త్రి మాట్లాడుతూ కోహ్లీని 50 ఓవర్ల ఫార్మాట్‌కు తిరుగులేని రాజుగా అభివర్ణించాడు. కోహ్లీ తన ఆటను మెరుగుపరచడానికి ప్రయత్నించాడని, దాని వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నాడని చెప్పాడు. అయితే ఇప్పుడు అతను తన సహజమైన ఆటను ఆడుతున్నాడని, సింగిల్స్ తీస్తూ, బంతిని అనవసరంగా గాల్లోకి లేపకుండా, అవసరమైతేనే భారీ షాట్లు కొడుతున్నాడని అన్నాడు.

కోహ్లీ తన ఆటలో ఎల్లప్పుడూ శక్తిని చూపిస్తూ, ప్రతి బంతిని ఆడుతూ క్రీజులో నిలదొక్కుకుంటాడని రవిశాస్త్రి కొనియాడాడు.



కృతి శెట్టి గ్లామర్ లుక్స్

# సాయి పల్లవి ఎప్పుడు కనిపిస్తుంది..?



కథలను ఎంపిక చేసుకోవడమే కాదు వాటిలో తన అభినయంతో అలరిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తుంది సహజ నటి సాయి పల్లవి. మలయాళ ప్రేమమ్ తో అదరగొట్టిన అమ్మడు తెలుగులో ఫిదా అంటూ మొదలు పెట్టి లేటెస్ట్ గా వచ్చిన తండేల్ వరకు సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ లెక్క వేరే అనేలా క్రేజ్ తెచ్చుకుంది. ప్రతి సినిమాలో తన పాత్రతో ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తూ సినిమా సినిమాకు తన రేంజ్ పెంచుకుంటూ వస్తుంది అమ్మడు. ఐతే తండేల్ తో సూపర్ హిట్ అందుకున్న సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఏం చేస్తుందో అని ఆడియన్స్ ఎగ్జైట్ అవుతున్నారు. సాయి పల్లవి ప్రస్తుతం హిందీలో సినిమాలు చేస్తుంది. అక్కడ ఏక్ దిన్, రామాయణం కథలతో అలరించబోతుంది. ఈ రెండు సినిమాలు రిలీజ్ అయ్యాక తప్పకుండా సాయి పల్లవి బాలీవుడ్ లో కూడా బిజీ అవుతుందని చెప్పొచ్చు. ఇక సౌత్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో సాయి పల్లవి మళ్లీ ఇప్పుడప్పుడే చూడటం కష్టమని అనిపిస్తుంది. ఎందుకంటే ఆమెకు నచ్చే కథలు రావట్లేదని టాక్. సాయి పల్లవి ని ఊహించుకుని కథలు రాసే రేంజ్ కి ఆమె వెళ్లినా కొన్ని కథలు విన్నా కూడా అవి అంతగా ప్రభావం చూపించట్లేదని చెప్పి నో చెప్పేసిందట. అందుకే సాయి పల్లవి ఓకే చెప్పింది అంటే సినిమా సూపర్ హిట్ అన్నట్టే ఫిక్స్ అవ్వొచ్చు. ఇదిలా ఉంటే నితిన్ హీరోగా బలగం వేణు డైరెక్షన్ లో నెక్స్ట్ ఎల్లమ్మ సినిమా రాబోతుంది. ఈ సినిమాలో టైటిల్ రోల్ లో సాయి పల్లవిని తీసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దిల్ రాజు సినిమా కాబట్టి సాయి పల్లవి నో చెప్పే ఛాన్స్ లేదు. సో ఆ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లే ఛాన్స్ ఉండగా నెక్స్ట్ ఇయర్ సాయి పల్లవిని తెర మీద చూసే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ సాయి పల్లవి ఆ సినిమా చేయకపోతే మాత్రం ఆమెను తెలుగు తెర మీద మరింత లేట్ గా చూసే ఛాన్స్ ఉంటుందని చెప్పొచ్చు. నితిన్ తో సాయి పల్లవి ఇదివరకు కూడా ఈ కాంబో చేయాల్సింది కానీ కుదరలేదు. మరి ఎల్లమ్మకు సాయి పల్లవి సైన్ చేస్తుందా లేదా అన్నది చూడాలి. బాలీవుడ్ లో తప్ప సాయి పల్లవి నెక్స్ట్ సినిమా ఎక్కడ కమిట్ అవ్వలేదు. మరి అమ్మడు ప్లానింగ్ ఎలా చేస్తుందో కానీ అమ్మడి ఫ్యాన్స్ మాత్రం సాయి పల్లవి ఎంత త్వరగా సినిమా చేస్తే అంత త్వరగా చూసేయాలని ఆసక్తిగా ఉన్నారు.



తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com